

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 3 ఆగస్టు 2025

పేజీలు 13


# మా ఊర్లో దయ్యాలు తిరుగుతున్నాయి..


# మాకు భయమేస్తోంది..!



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఉగ్గు మూడి గ్రామ పంచాయితీ లో సుమారు 350కుటుంబాలు ఇందులో యస్. సి. 250 కుటుంబాలు. మిగిలిన 100 కుటుంబాలు బి.సి. ఓసి.యస్ టి. కులానికి చెందిన వారు ఉన్నారు. ఉగ్గుమూడి గ్రామం అంటే నెల్లూరు జిల్లా లో తెలియని వారు ఉండరు. గతంలో ఎప్పుడు చూసిన పార్టీల తగాదాలతో ఇల్లు, ఓల్లు, గుల్ల చేసుకునే ఊరు. జగడాలకు నిలయం గా గతంలో ఉగ్గు మూడి గ్రామం ఉండేది. కాని పాత అలవాట్లుకు స్వస్తి పలికి ప్రతి ఒక్కరు సంపాదనే ధ్యేయంగా ఇటు, వ్యవ శాయం.అటు ప్రవేటు కంపినీలో ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గతంలో ఉగ్గు మూడిలో పోలీసులు డ్యూటీలు చేసే వారు. కాని ఇప్పుడు ఆ. పరిస్థితి లేదు ఎప్పుడో ఒక సారి ఆ గ్రామంలోకి పోలీసులు వస్తే ఆశర్య పోతుంటారు. 35 సం క్రితం ఇంటికి 4 బరి సిలు, ఇంటి ముందు రాళ్ళు, పోగే సుకుని ఏ సమయంలో ఎం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండేది.గత 3 నెలల నుంచి ఆ గ్రామంలో దెయ్యాల భయం తో బిక్కు, బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఒక సంవత్సర కాలంలో సుమారు 8 మంది మృతి చెందారు. ఈ వరుస మరణాలతో దిగువ హరిజన వాడలో శీతాలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పొంగళ్ళు పెట్టుకున్నారు. అంతే కాకుండ ఇటీవల ఊర్లో ఒక వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందాడు. దీంతో హరిజన వాడలో ఉన్న దెయ్యం ఊర్లో కి వచ్చేసి తిరుగుతుందని దాని వలన ముని రాజ అనే వ్యక్తి చని పోయాడని కొంత మంది బావించి మనం కూడ ఎదో ఒకటి చేసి దెయ్యాన్ని వదిలించు కోవాలని ఓ మాంత్రి కుడిని తీసుకు వచ్చి చూపించారు. ఆయన గ్రామాన్ని చూసి గ్రామ దేవత గంగమ్మకు నోరు కట్టేశారు. దీని వలన ఊరికి అరిష్టం పొంచి ఉంది అని చెప్పడంతో . ఇప్పుడు మేము ఏమి చేయాలి స్వామి అని గ్రామస్తులు ఆ మాంత్రికుని అడిగారు. మాంత్రికుడు స్పందించి 10 లక్షలు ఖర్చు తో గంగమ్మ నోరు తెరిపించగలను అన్నాడు మాంత్రికుడు. దీంతో ఊర్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి ఎంత వసూలు చేయాలన్న పనిలో గ్రామస్తులు ఉన్నారు. ఈ మూడ నమ్మకాలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి పడుతూ గ్రామ పొంగళ్ళు పోస్తున్నారు. ఈ పరిస్థితులో మూడ నమ్మకాలను నమ్మవద్దు అని చెప్పినా ఆ గ్రామస్తులు వినే పరిస్థితి కనబడటం లేదు.









## శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దర్శించుకున్నారు. శనివారం ఉద యం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో కుటుంబ సభ్యుల తో కలసి పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శన అనంతరం రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించా రు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ దేశం, ప్రజలు సుభిక్షం గా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



## ప్రజల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి




వివరాలు 4 లో








# ఔషధ మొక్కల పెంపకం అందరికీ ఆవశ్యకం: వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఔషధ మొక్కల పెంపకం ఆవశ్యకమనీ ఇంచార్జ్ విసి ఆచార్య అప్పారావు పేర్కొన్నారు. ఎస్వియు సెనేట్ సెట్ హాల్ లో బాటనీ విభాగం, శ్రీరాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఔషధ మొక్కల పెంపకం సవాళ్లు అంశంపై జరిగిన రెండు రోజుల సదస్సు శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి అప్పారావు హాజరై నేటి దైనందిన జీవితంలో ఆయుర్వేదిక్ ఔషధాలు మన జీవనంలో జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. ప్రాచీన కాలంలో ఉపయోగించినటువంటి యునాని, ఆయుర్వేదిక్, సిద్ధ, మొదలగు పద్ధతులను అవలంబించాలని అందుకొరకు విస్తారంగా విస్తృతంగా ఆయుర్వేద ఔషధ మొక్కలను పెంచాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ యువత, విద్యార్థిలోకం ప్రస్తుతం ఔషధ మొక్కల పెంపకం, వాటిపై విశ్లేషణతో పాటు పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్వియూ ప్రాంగణంలో ఔషధ మొక్కలు పెంపకం కోసం కావలసిన స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. సీఈవో మెడిసిన్ ప్లాంట్స్ ఆంధ్రప్రదేశ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఔషధ మొక్కల పెంపకం అవసరమని ప్రస్తుతం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధుల్లో డయాబెటిస్ ఒకటని ఈ డయాబెటిస్ వ్యాధిని మేము 30 మందిపై ఆయుర్వేద మందులతో ప్రయోగించి సాదారణమైన ఆరోగ్య స్థాయికి తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేణు దీక్షిత్, డాక్టర్ విజయ, డాక్టర్ కామాక్షమ్మ, టి.గంగాధరం, రైతులు, విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, గ్రేట్ విజన్ సొసైటీ, పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ, సియస్ డి సంస్థ వారు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లోకి ప్రైవేట్ వ్యక్తులు నిషేధం

**ఈ నిబంధనలు తక్షణమే అమలు చేయాలి : జిల్లా కలెక్టర్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** విద్యా సంస్థల ఆవరణలో అనధికార ప్రైవేటు వ్యక్తులు నిషేధమని, విద్యా వ్యవస్థకు విద్యార్థులకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఏపీ పాఠశాల విద్యా సంచాలకులు విజయ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారని, జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, కేజీ విబిలు రెసిడెన్షియల్ వెల్ఫేర్ హాస్టల్స్ లలో తక్షణమే ఈ నిబంధనలు అమలు చేయాల ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. పాఠశాలలోకి తల్లిదండ్రులు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తప్ప ఇతర వ్యక్తులు సంస్థలు సంఘాలకు ప్రవేశం నిషేదించడమైనదన్నారు. ఏవైనా వివరాలు ఇవ్వాలన్న ప్రధానోపాధ్యాయుల ద్వారా మాత్రమే ఇవ్వాలని, పిల్లలు తో సంభాషణ క్లాస్ రూమ్‌లోకి వెళ్లడం వారితో ఫోటోలు తీయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచార సామగ్రి జెండాలు కొండలు బ్యానర్లు నిషేధం. ఈ మార్గదర్శకాలను జిల్లాలోని రెసిడెన్షియల్, పాఠశాల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయు లు ఎస్ఎంఎస్ సభ్యులు సంబంధిత అధికారులు కచ్చితంగా పాటించాలన్నారు. బయట వ్యక్తులు పార్టీకి సంబంధించిన ప్రచారాలు చేసిన విద్యార్థులకు ముందు అనుమతి లేకుండా కానుకలు అందజేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని ప్రజలందరూ ఈ నిబంధనలు గౌరవించి పిల్లలు భద్రతా పాఠశాల అభ్యున్నతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## పీఎం, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతన్న ఖాతాల్లోకి నిధులు జమ చేయడం పట్ల టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కొమరగుంటలో ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నిధులు జమ చేయడం పట్ల రైతులు ధన్యవాదాలు తెలియజేశారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా 7553 మంది రైతులకు లబ్ధి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం లో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం ద్వారా 5 కోట్ల 11 లక్షల అరవై ఏడువేల రూపాయలతో 7553 మంది రైతులకు లబ్ధిచేకూరడం జరిగిందని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు.

## పార్టీలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేద్దాం..

**- తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేద్దామని తిరుపతి రూరల్ మండలం మండల అధ్యక్షుడు మూలం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల ఎంపీడీవో రామచంద్ర అధ్యక్షతన అన్ని శాఖ అధికారులతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో త్రాగునీరు, పారిశుధ్యం ఇతర మౌలిక వసతి సౌకర్యాలపై పంచాయతీ వారీగా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనంతవరకూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మండల,గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# అన్నదాతను ఆదుకోవడానికి రైతు భరోసా..మేకల తిరుమలరెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అన్నదాతను ఆదుకోవడానికి రైతులకు రైతు భరోసా రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నదాతను ఆదుకోవడానికి ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. శనివారం రామచంద్రపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని మండల వ్యవసాయ అధికారి మమత తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమల్లో భాగంగా తెలుగు విడత రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఆగస్టు 15 ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు శ్రీ శక్తి పేరిట కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మాజీ ఎంపీపీ తనికొండ కేసువలు నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెడి జగన్ రాయల్, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సాయి రెడ్డి, రావిళ్ళ గిరిబాబు, ధనుంజయులు రాయల్, దినేష్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి భాషోత్సవ జాతీయ సదస్సు

**వర్సిటీలో 14వరకు డేస్కాలర్స్ కు స్పాట్ అడ్మిషన్లు**
**సమావేశంలో జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జాతీయ సంస్కృత వర్సిటీ, ఉత్కల పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రస్థాన త్రయంలో భాషోత్సవం పేరుతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తెలిపారు. శనివారం వర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్కృత విద్యాపీఠం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ విశ్వవిద్యాలయంగా అవతరించిందన్నారు. వర్సిటీలో ఎన్ఇపీ-2020 విధానాన్ని అమలు చేస్తూ పలు నూతన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే వర్సిటీలో యూజీ, పీజీ కోర్సులలో పదుల సంఖ్యలో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 14వ తేదీ వరకు కేవలం డేస్కాలర్స్ కు స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జాతీయ సదస్సుకు వీసీలు, ఒరిస్సా గవర్నర్, ఉత్తరాఖండ్ సీఎం హాజరవుతారని తెలిపారు. అలాగే స్వామినారాయణ సంప్రదాయ సంస్థలతో విశ్వవిద్యాలయం పరస్పర అవగాహనా ఒప్పందం చేసుకుని అమెరికా, ఇగ్లండ్, అబుదబి, నేపాల్లో ఉన్న సంస్థలతో కలసి విశేష పరిశోధనలు జరపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ వెంకటనారాయణ, ఉత్కల పీఠం డైరెక్టర్ జ్ఞానరంజన్పండా, పీఆర్ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఏపీఆర్ డాక్టర్ కనపాల కుమార్ పాల్గొన్నారు.

## వాకాడు తాసిల్దార్ గా సయ్యద్ ఇక్బాల్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు తాసిల్దారుగా సయ్యద్ ఇక్బాల్ ను నియమిస్తు శనివారం తిరుపతి జిల్లా ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వాకాడు తహసిల్దార్ రామయ్య పలు కారణాలతో సస్పెండ్ చేయడంతో ఇటీవల తడలో పనిచేస్తు సెలవుల్లో ఉన్న సయ్యద్ ఇక్బాల్ వాకాడు మండలం తాసిల్దారుగా ఉన్నత అధికారులు నియమించారు.

## శ్రీ కోదండరామస్వామివారికి బంగారు తులసి హారం బహుకరణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ కోదండ రామ స్వామివారికి శనివారం సాయంత్రం బెంగళూరుకు చెందిన దాత బంగారు తులసి హారం బహుకరించారు. రూ.26 లక్షల విలువైన 257 గ్రాముల బంగారు తులసి దళాలపై గాయత్రి బీజాక్షరాలు చెక్కబడిన హారంను దాత ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్నకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద కుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి : గువ్వల రమేష్ రెడ్డి



**చౌడపల్లి రూరల్, మెజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని రెండు విధాలా చూస్తోందని సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందుతాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన పెద్ద కొండామారి దిగువపల్లి సచివాలయాల్లో జరుగుతున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అదేవిధంగా నూతనంగా మంజూరైన వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను గురించి హామీ ఇచ్చారని ప్రస్తుతం సంవత్సర కాలంలోనే నెరవేరుస్తున్నట్లు ఆయన వివరించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా మొదటి విడత లోనే రైతు కుటుంబానికి రూ 7వేలు బ్యాంకులో జమ అవుతుందన్నారు. సంక్షోభంలో నూ సంక్షేమ బాట పడుతున్నట్లు వివరించారు. రైతులు పింఛనుదారులు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, బోయకొండ సుబ్బు, సోము, రెడ్డి, పవన్ ,కుమార్ రెడ్డి , ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే పేదలకు భరోసా:కాపులూరు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పేదలకు భరోసా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామయ్య ఆచారి అన్నారు. శుక్ర,శనివారాల్లో మండలంలోని యల్లశిరిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్థానిక పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సామాజిక భద్రతకు ప్రతి నెల ఒకటో తేదీ క్రమం తప్పకుండా పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తూ సంక్షేమం,అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమారు ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎల్లసిరి పంచాయతీ పరిధిలో లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుల పోచారెడ్డి ప్రతాప్ రెడ్డి,ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉద్దూరు సుబ్రహ్మణ్యం, బూత్ కన్వీనర్ వాటంబేటీ మస్తానయ్య,స్థానిక నాయకులు, గుండుబోయిన రామయ్య, వాటంబేటి వెంకటేశ్వర్లు,విఓఏ కాళెమ్మ,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తల్లిపాలే బిడ్డకు అమృతమని కోట సిడిపిఓ మునికుమారి తెలిపారు. చిట్టమూరు దళిత వాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిపాల విశిష్టతను గూర్చి వివరించారు.బిడ్డ ఆరోగ్యానికి పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయసు వచ్చేవరకు తల్లిపాలు పట్టించాలన్నారు.తల్లిపాలు బిడ్డ మానసిక,శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు.పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్న సిడిపిఓ మునికుమారి బిడ్డ పుట్టిన గంట లోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశమన్నారు. నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని,తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుని ప్రచారం చేయాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత,స్థానిక వైద్యాధికారిని పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి: ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి అన్నారు. శనివారం చిట్టమూరు మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.శాఖల వారీగా అధికారులు నివేదికలు సమర్పించారు. ఎంపీటీసీలు,సర్పంచ్‌లు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిప్పల వెంకటయ్య,మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య,రాయపు సుబ్బమ్మ, ఎంపీటీసీలు,సర్పంచులు,మండల స్థాయి అన్ని శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా మాంజూరైన వితంతు పింఛన్లు పంపిణీ



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిక్కవరం గ్రామంలో నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను తెలుగుదేశం పార్టీ మండలాధ్య క్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి అందచేశారు. గ్రామ గ్రామాన జరిగిన కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దువ్వూరు మాట్లాడు తూ ప్రభుత్వం డిసెంబర్ 2023 నుంచి గత నెల వరకు పింఛన్ తీసుకుంటూ భర్త చని పోయిన మహిళలకు ఎప్పటికప్పుడు వితంతు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. అందులో భాగంగా ఆగష్టు 1న వితంతు(నూతన) పింఛన్లు మండలంలో మంజూరైనవి సచివాలయ సిబ్బంది పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు ఉన్నారు.

## పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా "కొండా"



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు పిఎసిఎస్ '(ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) పర్సన్ ఇన్‌చార్జ్‌గా కొండా రామచంద్రారెడ్డిని నియమించారు. ప్రభుత్వం తాజాగ ఇచ్చిన ఉత్తర్వుల్లో చిల్లకూరు పిఎసిఎస్‌కు త్రీమెన్ కమిటీని ప్రకటించారు. చిల్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు నాయకులు కొండా రామచంద్రారెడ్డిని పర్సన్ ఇన్‌చార్జ్‌గానూ వడ్డికండ్రిగ గ్రామానికి చెందిన ఇరగా వీర రాఘవయ్య, ఏరూరు గ్రామానికి చెందిన దర్శి రమణయ్యలను సభ్యులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్‌చార్జ్‌గా ఎన్నికైన రామంద్రారెడ్డి తనను ఎంపిక చేసిన ఎంఎల్ఏ డాక్టర్ సునీల్‌కుమార్, తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీలకు ధన్యవాదాలు తెలిపారు. పిఎసిఎస్ పర్సన్ ఇనాచార్జ్‌గా ఎంపికైన రామచంద్రారెడ్డికి పిఎసిఎస్ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం నాయకులు పిఎసిఎస్ సభ్యులు అభినందనలు తెలియేశారు.

## రైతుల అండగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల : ఎమ్మెల్యే పాశిం



**గూడూరు మేజర్‌న్యూస్:** రైతులకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ యోజన-అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో అర్హులైన రైతులకు మంజూరు అయిన 14 కోట్ల 91 లక్షల రూపాయల చెక్కును రైతులకు అందించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులను నిర్లక్ష్యం చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుఎస్తూ వ్యవసాయంలో అధిక లాభాలు గడించేందుకు తమ వంతు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. యాంత్రికఐకు తోడు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకు తెస్తున్నామని దీంతో రైతు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా సూపర్ 6 పథకాలలో ఒక్కోటి అమలు చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసాము, చెప్పిన మాట ప్రకారం ఎంత మంది చదువుతుంటే అంత మందికి 15 వేలు అందించామని నేడు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు 20 వేలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మొదటి విడతగా రూ.7 వేలు రతై ఖాతాకు జమ చేస్తున్నామని రెండవ విడత అక్టోబర్‌లో రూ.7 వేలు, నవరిలో రూ.6వేలు జమ చేస్తామన్నారు. పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ కింద గూడూరు మండలం లో 5188 మందికి రూ.3 కోట్ల 40 లక్షలు చిల్లకూరు మండలం లో 4591 మందికి రూ.3 కోట్ల 12 లక్షలు కోట మండలం లో 3745 మందికి రూ.2 కోట్ల 51 లక్షలు వాకాడు మండలంలో 3795 మందికి రూ.2 కోట్ల 51 లక్షలు చిట్టమూరు మండలం లో 4898 మందికి రూ.3 కోట్ల 37 లక్షలు మొత్తం నియోజకవర్గం నందు 22217 మందికి రూ.14 కోట్ల 91 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎడి గోపీనాయక్, ఎఓ భవానీ, వ్యవసాయశాఖ సబ్బంది తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వరాజు, బిల్లు చెంచురామయ్య, ఇజ్రాయేల్‌కుమార్, అబ్దుల్ రహీం, చిల్లకూరు పట్టాభిరెడ్డి, పలాగాటి భాస్కర్‌రెడ్డి, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, జలీల్‌భాష, మోహన్‌రెడ్డి, మేకల కుమార్, సతీష్‌యాదవ్, రైతులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే టీడీపీ ఎజెండా

**- అన్నదాతకు డబుల్ సంక్షేమం రెట్టింపు సంతోషం**
**- సి.ఎంకి కృతజ్ఞతలు తెలుపుతూ విత్తనాలతో ఆయన చిత్రపటానికి అభిషేకం**
**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం**





**కుప్పం, మేజర్‌న్యూస్:** అన్నదాతల కళ్లలో ఆనందం నింపుతూ, రైతుల ఇళ్లల్లో పండుగ వాతావరణం తెస్తూ అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింధని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నంలు పేర్కొన్నారు.ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తోంది.అందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ పథకం శనివారం ఆచరణలోకి వచ్చింది. సూపర్ సిక్స్ హామీల్లో మరొక హామీ విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కుప్పం పట్టణంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం పంపిణీలో భాగంగా 36368 మంది రైతులకు రూ.23.96 కోట్ల చెక్కును ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నంలు పంపిణీ చేశారు.సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాతకు డబుల్ సంక్షేమం రెట్టింపు సంతోషంతో ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అందిస్తోందని రైతులకు నాయకులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ విత్తనాలతో ఆయన చిత్రపటానికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, జి.ఎం రాజు, గోపీనాథ్, జనసేన పార్టీ నరేష్, బిజెపి తులసినాథ్, నాను, మంజునాథ్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి నాయుడు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, త్రిలోక్ భాగ్యలక్ష్మి, నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్సన్ ఇన్‌చార్జ్‌ని కలసిన పిఎసిఎస్ సిఇఓ



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) పర్సన్ ఇన్‌చార్జ్‌గా ఎంపికైన కొండా రామచంద్రారెడ్డిని సిఇఓ రాజనేని రామానాయుడు కలసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం కొండా నివాసంలో పిఎసిఎస్ సిఇఓ, సిబ్బంది కలసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్‌లో లావాదేవీలుపై చర్చించారు. త్వరగా బాధ్యతలు చేపట్టాలని సిఇఓ రామచంద్రారెడ్డిని కోరారు. సిఇఓ వెంట మల్లిఖార్జున్, రాధయ్య, సలీమ్ తదితరులు ఉన్నారు.

## శివాడీలో ఉచిత వైద్య శిబిరం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం లోని శివాడి గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో కుప్పం పిఈఎస్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి, ధనంజయ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంక ల్పంతో గ్రామ సేవా సమితి ఏర్పాటు చేసి 32 సంవత్సరాలు పూర్త యిన సందర్భంగా కుప్పం పిఈఎస్ ఆసుపత్రి సహకారంతో శంక రాయలపేటలోని సంత గేటు ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహించా మన్నారు. పిఇఎస్ డాక్టర్లు చంద్ర, వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి వస్తున్న రోగులకు బీపీ, షుగరు ,బోదకాలు, దీర్ఘకాలిక వ్యాధులు క్యాన్సర్, రక్తహీనత, తదితర వాటికి 255 మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త దాన కార్యక్రమంలో యువత, సచివాలయ సిబ్బంది, గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవ సమితి నిర్వాహకులు రామ్మూర్తి, ధనంజయ సర్పంచ్ హరినాథ్ , పి ఇ ఎస్ వైద్య బృందం, పిఆర్ఓ వెంకటేష్ , చంద్ర పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ, నూతన పింఛన్లు పంపిణీ



**చౌడేపల్లిరూరల్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న అన్నదాత సుఖీభవ కిసాన్ యోజన నూతన పింఛన్ల కార్యక్రమంలో చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ అన్నదాతకు అండగా పింఛనుదారులకు భరోసాగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. అర్హులందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పింఛన్లు అందుతాయి అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వం పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాసాగర్ , కార్తీక్ ,భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రవీణ్ గందోడి, జనసేన కుంచి నరేష్ పింఛనుదారులు రైతులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లిలో గల రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రావణ మాసం శనివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు అభిషేకాలు అలంకరణ గావించారు. అలంకార ప్రియుడు వేణుగోపాల స్వామిని అత్యంత సుందరంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉభయ దారులు ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# ప్రజల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యం: మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రజల అభివృద్ధే సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం రొంపిచెర్లలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల చేశారు. సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలో పెన్షన్ల పెంపు, ఉచిత బియ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేశామన్నారు. ఈనెల 15న మహిళలకు ఉచిత ఆర్టీసీబస్సు పథకాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. రాయలసీమలోని చిత్తూరు అన్నమయ్య జిల్లాల్లో రైతులకు సాగునీరు అందించేందుకు గోదావరి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకువస్తామని చెప్పారు. గతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి నీరు లేకుండానే కాలువలు తవ్వారని గుర్తు చేశారు. తాము నీరు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గానుగ చింతలో పది సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాజెక్టు ముంపు భూములకు ఇంత వరకు పరిహారం మంజూరు చేయలేదని తెలిపారు. నాడు నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు రంగులు వేసి రూ.1300 కోట్ల డబ్బులు కాజేశారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో రూ.5000, పీఎం కిసాన్ పథకంలో రూ.2000 వంతున 2,05,753 మంది రైతుల ఖాతాలలో రూ.138 కోట్లు జమ చేశారన్నారు. అలాగే రెండవ విడత అక్టోబరు, మూడవ విడత జనవరిలో రైతులకు జమ చేస్తామన్నారు. అలాగే మామిడి రైతులకు రూ.135కోట్ల సబ్సిడీ నిధులు వచ్చాయన్నారు. వీటిని త్వరలోనే రైతుల ఖాతాలలో జమచేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ జేడీ మురళీ కృష్ణ, తహసీల్దార్ అమరనాథ్, కురబకార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, టీడీపీ నాయకులు ఇమ్రాన్‌ఖాన్, పురం మల్లయ్య, శివారెడ్డి, దుస్స వెంకటరమణారెడ్డి, సింగల్‌విండో చైర్మన్ రఘునాథ రెడ్డి, హరిబాబు, పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే బొజ్జల వీడ్కోలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్రమంత్రి నితిన్ గట్కారి తిరుపతి పర్యటన సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తిరిగి వెళుతున్న సందర్భంగా కేంద్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి నితిన్ గట్కరిని రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్డీఓతో కలిసి శ్రీకాళహస్తికే ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అందించారు. నియోజకవర్గం అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్రమంత్రికి గడ్కరీకి వినతి పత్రం అందించారు.



# రేపు జిల్లాకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి రాక

## చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక రోజు పర్యటనలో భాగంగా ఆగస్టు 4 న జిల్లాకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి తన పర్యటనలో భాగంగా తిరుపతి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉ.9 గంటలకు చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం పసలవానిమిట్ట గ్రామం చేరుకొని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఉ.10.45 గంలకు చిత్తూరు మండలం ఈడిగపల్లి గ్రామానికి చేరుకొని హెల్త్ క్లినిక్ ను ప్రారంభిస్తారని, తదుపరి మధ్యాహ్నం 12 గం.లకు పాలసముద్రం చేరుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి మధ్యాహ్నం 1.10గం.లకు తిరుపతికి బయలుదేరి వెళ్తారని కలెక్టర్ ఓ పర్యటనలో తెలిపారు.

# ఎస్వీయూలో బీటెక్ (స్వీడన్) ప్రవేశాలకు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (స్వీడన్) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం – స్వీడన్లోని బ్లెకింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో జరిగిన పరస్పర అంగీకార ఒప్పందం ప్రకారం ఎస్వీయూ బీటెక్ 4సంవత్సరాల కోర్సు కొనసాగుతోందన్నారు. అయితే ఈ ప్రోగ్రాం మూడు సంవత్సరాలు ఎస్వీయూలో ఒక సంవత్సరం స్వీడన్ లోని బెక్లింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో విద్యార్థులు చదవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కావున 2025–26 విద్యా సంవత్సరానికి ఈ ప్రోగ్రాంలో చేరదలచిన విద్యార్థులు ఈనెల 4వ తేదీ నుంచి 14 వతేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ల విభాగం ద్వారా ఆసక్తిగల విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చని తెలియజేశారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు







**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ నటులు సుహాస్, అశ్విన్ బాబు, ఆది, ప్రముఖ సంగీత దర్శకుడు థమన్, డ్రమ్స్ శివమణిలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సుహాస్ మీడియాతో మాట్లాడుతూ వెట్రిమారన్ దర్శకత్వంలో తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న సినిమా షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. సినిమా ప్రారంభం సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నామని అన్నారు. తెలుగులో కూడా ఓ ప్రాజెక్ట్ చేస్తున్నట్లు చెప్పారు.

# పేదల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

### పింఛన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే.. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నిరుపేదల కళ్ళల్లో ఆనందం చూడడం.. కూటమి ప్రభుత్వం లక్ష్యమని పింఛన్లు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని లబ్ధిదారుల కళ్లల్లో చాలా ఆనందం చూసామని రాష్ట్ర చరిత్రలో రికార్డు స్థాయిలో సామాజిక పింఛన్ల పంపిణీ జరిగిందని ఒకే ఒక్క రోజులో 95.05శాతం లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేసి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వితంతువులకు పెన్షన్లు అంస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద నూతనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరైన లబ్దిదారులకు పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంపెన్షన్లు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఓజిలి, పెళ్లకూరు, నాయుడుపేట మండలాల ఎంపీడీఓలు సురేష్ బాబు, విజయలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌రఫీ, నాయకులు శిరసనంబేటి విజయ భాస్కర్‌రెడ్డి, నెలవల రాజేష్, ఓజిలి, పెళ్లకూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్‌కుమార్ నాయుడు, సంచి కృష్ణయ్య,గున్నం మధుసూదన్‌రెడ్డి, సంచి కృష్ణయ్య, గుజ్జలపూడి విజయ్‌కుమార్ నాయుడు, గున్నం సేవ ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, అవధానం సుధీర్, కట్ట వెంకటరమణారెడ్డి, పొట్లపూడి రాజేష్, బచ్చుల రవీంద్ర రెడ్డి, గుర్రం కొండ మాజీ సర్పంచ్ ముప్పాళ్ళ పరంధామరాజు, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభావతమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బందిలి లక్ష్మి, పురుషోత్తం రాజు, అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులకు అండగా నిలబడే నాయకుడు చంద్రబాబు

## పీఎం కిసాన్ యోజన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రైతు కుటుంబంలో పుట్టిన నాయకుడు రైతుల కష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్రంలోని రైతుల కష్టాలు తీర్చడానికి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాకి రూ.20వేలులో మొదటి దఫా రూ.7వేలు రైతుల ఖాతాల్లో "అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన" నిధులు జమ చేసినట్లు చెప్పారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ యోజన" కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టిందే రైతులు, పేద ప్రజల కష్టాలు తీర్చడానికేనని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని, యాంత్రీకరణను ప్రోత్సహించే ఉద్దేశంతో గతంలోనే డ్రిప్ ఇరిగేషన్ పరిచయం చేశారని, యంత్రాలను రైతులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మామిడ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.4వేలు టన్నుకు రాయితీ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి 20,658 రైతులకు రూ.7.52కోట్ల అన్నదాత సుఖీభవ- పిఎంకిసాన్ నిధుల మెగా చెక్కును రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, మాజీఎమ్మెల్సీ బీఎన్.రాజసింహులు, మాజీఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, కూటమి నాయకులు సురేంద్ర కుమార్, సుబ్బానాయుడు, రఘు, కోదండ యాదవ్, శశికర్ బాబు, వెంకటేష్ యాదవ్, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, అనురాధ, మోహన్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, వ్యవసాయ శాఖ ఏడీ ఉమా, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, ఏఓ వేణుగోపాల్, ఎంపీడీఓ శిరీష, తహశీల్దారు కులశేఖర్, రైతుసంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద లబ్ధిదారులకు 105 కోట్లు జమ

**జిల్లాలో రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందేలా చూస్తాం: కలెక్టర్**

**రైతులకు ఉపయోగపడే విధంగా యాంత్రికరణ అమలు చేయడం, డ్రోన్లను సబ్సిడీపై అందించడం జరుగుతుంది : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రైతులు సంక్షేమం కోసం ప్రభుత్వము ఎన్నో మంచి కార్యక్రమాలను తీసుకొస్తుం దని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోంటుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏపీ సీడ్స్ కార్యాల యంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2025బి2026 మొదటి విడత జిల్లా స్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, రైతు సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ అన్నదాత సుఖీభవ పథకం సంబంధించిన గ్రీవెన్స్, ఘన జీవామృతంను తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమం కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను తీసుకొస్తుందని, రైతులను అన్ని విధాలుగా ఆర్థిక భరోసా కల్పించేలా ఆదుకోంటుంది అని తెలిపారు. జిల్లాలో రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందేలా చూస్తాం అని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ రెండు కలిపి మన రాష్ట్రంలో ముఖ్య మంత్రి మన రాష్ట్ర రైతులందరికీ కూడా సంవత్స రానికి 20,000 చొప్పున ప్రతి రైతు కుటుంబానికి కూడా ఈరోజు అందిస్తున్నారు దాంట్లో భాగంగానే ఈరోజు మొదటి విడత ఏదైతే ఖరీఫ్ కు ముందు రూ.7000 ప్రతి ఒక్క రైతుఖాతాకి ఈరోజు జమ చేయడం జరుగుతుంద న్నారు. రూ.20వేలు గాను సంవత్సరానికి మూడు విడత ల్లో రైతులు ఖాతాలుకు మనం జమ చేస్తామన్నారు. మొదటిది రూ.7వేలు జమ చేయడం జరిగిందన్నారు. 1,54,908 మంది రైతులకి ఈరోజు మన జిల్లాలో 105 కోట్ల రూపాయలు కూడా జమచేయడం జరుగుతుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారాణసిలో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శిలో పాల్గొని పథకాన్ని అమలు చెయ్యడం జరుగుతోందన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు పెట్టుబడిసాయం కింద రూ.20 వేలు రైతులు అందుకోవడం జరుగుతోందన్నారు. అందు లో భాగంగా నేడు రభి సీజన్ సందర్భంగా మొదటి విడతలో భాగంగా రబీ సీజన్ ప్రారంభం సందర్భంగా రైతులకు పెట్టుబడి సాయం కింద 7000 రూపాయలు ఇవ్వడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 22000 మందికి పైగా రైతులకు పథకం అమలు అవుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆయిల్ ఫామ్ పంటలు పథకం వైపు కుడా రైతులు మొగ్గ చూపాలని కోరారు. ఆయిల్ ఫామ్ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ నాలుగు సంవత్సరాలు వరకు ఇవ్వడం జరుగుతుంది. అయిల్ ఫామ్‌లో అంతర పంటలు కుడా వెసుకోనే వెసులుబాటు ఉంటుందన్నారు. జిల్లా వ్యవ సాయశాఖ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం పిఎం కిసాన్ కింద జిల్లాలో 1,54,908 రైతు లకు105 కోట్ల రూపాయలు ఈరోజు రైతులు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ఏదైనా కారణం వల్ల జమ కాకపోతే సమీప గ్రామంలో రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి మీరు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. పొలం ఉన్న ప్రతి రైతు వారి పొలానికి సంబంధించి ఆధార్ లింక్ అనేది తప్పనిసరిగా ఉండాలని ఇతర కారణాలు వలన చేసుకొని రైతులు బ్యాంక్ అకౌంట్‌తో ఈకేవైసీ పూర్తి అయ్యేలా చూసుకోవాలని తెలిపారు. ఇతర కారణాలు వలన మొదటి విడతలో జమ కాని రైతులకు రెండవ విడతలో అక్టోబర్లో రెండు విడుతలకు సంబంధిం చిన



డబ్బులు వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని రైతులకు ఎందుకు జమ కాలేదని కారణాలు తెలుసుకొని జమ అయ్యేలా రేపటి నుంచి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకము సంబంధించింది రైతులు వాట్సాప్ నెంబర్ 9552300009 ద్వారా తమ వివరాలను తెలుసు కోవచ్చని తెలిపారు. క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి మీ సమీప బ్యాంకు మేనేజర్‌ను కలిసి ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ ఇన్సూరెన్స్ ఎకరాకి కేవలం రూ.168లు మాత్రమే కట్టాలని, ప్రకృతి వైపరీత్యాలు వలన రైతులు పంటనష్టం జరిగితే రూ.70 వేల వరకు ఇన్సూరెన్స్ అమౌంట్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ పథకం సంబంధించిన చెక్కును రైతులకు అందజేయడం జరిగింది. రైతు సంఘం నాయకులు విత్తనాలు కిట్‌ను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సంఘాలు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# సంస్కృత వర్సిటీలో అరుదైన టెంపుల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

జాతీయ సంస్కృత వర్సిటీలో ఐరన్, సిమెంట్ వినియోగించకుండా కేవలం సున్నంతో అరుదైన టెంపుల్న నిర్మించారు. గుజరాత్ గాంధీనగర్లోని అక్షరధామంకు చెందిన శ్రీస్వామినారాయణ సాంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిరాన్ని స్థాపించారు. ప్రాచీన కట్టడాల పద్దతిలో కేవలం పూర్తి స్థాయిలో సున్నంతో నిర్మించిన ఈ ఆలయాన్ని ఆదివారం ప్రముఖులు హాజరై ఆవిష్కరించనున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, మూలవిరాట్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుదైన ఆలయ కట్టడాన్ని వర్సిటీలో నిర్మించడం గర్వంగా ఉందని రిజిస్ట్రార్, అధికారులు, విద్యార్థులు అనందం వ్యక్తం చేశారు.

# అన్నదాత సుఖీభవ మొదటి విడత ప్రారంభించిన ఎమ్మెల్యే



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం" 2025 – 26 మొదటి విడత నిధుల విడుదల ప్రారంభోత్సవం కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ హాజరయ్యారు. పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ రైతులకు అండగా నిలబడేందుకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందని, రైతులకష్టం తీర్చేందుకు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ధ్యేయంగా ఏడాదికి రైతులకు ఇచ్చే రూ.20 వేలులో మొదటి విడతగా రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిం దన్నారు. పూతలపట్టునియోజకవర్గానికి మొత్తం రూ.23.01 కోట్లు నిధులు మంజూరు కాగా, అందులో అన్నదాత సుఖీభవ 16.94 కోట్లుగా, పిఎం కిసాన్ యోజనకు రూ.6.07కోట్లు మంజూరు అయినట్లు చెప్పారు. ఐరాల మండలంలో రూ.4.36 కోట్లు, యాదమరి మండలంలో రూ.4.01 కోట్లు, బంగారుపాలెం మండలంకు రూ. 6.13 కోట్లు, పూతలపట్టు మండలంకు రూ.4.14 కోట్లు, తవనంపల్లి మండలం రూ.4.38 కోట్ల నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, సింగల్ విండో ఛైర్మన్ చిత్ర నాయుడు, సింగల్ విండో డైరెక్టర్స్ మహబూబ్ బాష, ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్స్ మోహన్, హరి ప్రసాద్(సతీష్), నాయకులు అమరనాథ్ నాయుడు, హేమయ్య, విజయేంద్ర యాదవ్, జి.యస్.కుమార్, ధరణీ, గోపి గౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో కూటమి ప్రభుత్వం హామీలలో భాగంగా శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభిం చారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి నెర వేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తున్నదని తెలిపారు. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు రెండవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు ఇద్దరూ కలసి అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో ప్రారం భించారు. రైతులకు చెప్పిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాతల ను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ పథకంలో ఒక్కో రైతుకు సంవత్సరానికి మూడు విడతలగా రూ.20వేలు నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుం దని ఎమ్మెల్యే తెలిపారు. ముక్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను ఆదు కొనే విధంగా చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్య వాదాలను తెలియజేశారు. తక్షణమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ వ్యవసాయశాఖ మంత్రిని దామల చెరువుకు పంపి ఒక ప్రనాకను సిద్ధం చేసి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి రైతుల నుండి మామిడి కొనుగోలు చేసి ప్రతి రైతుకు గుజ్జు పరిశ్రమ, మండీ వ్యాపారులనుండి రైతులకు కిలో 8 రూపాయలు లెక్కనకొనుగోలు చేసిన తర్వాత రైతులఖాతాలో కిలోకి 4రూపాయల చప్పున నగదును రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు ఆర్డిఓ, తహసిల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవోలు వెంకటరత్నం, శేఖర్, తిరుపతి ఏడిఏ మనోహర్ బాబు, డీడీఓ మల్లికార్జునయ్య, మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిపిఎం షణ్ముగం, సర్పంచ్ రూపరామమూర్తి, పల్లినేని సుబ్రహ్మ ణ్యం నాయుడు, గౌస్‌బాషా, దేవర మనో హర్, ఏజీ.బాల, ప్రవీణ్‌రాయల్, రమేష్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, తులసి రెడ్డి,తపసి మురళి రెడ్డి, డిష్ గోపి, సునీల్, భాస్కర్, రాజు రాయల్, మునిరత్నం రాయల్, గ్యాస్ నాగరాజ, టైలర్ శంకర్, హరి, హుస్సేన్, గిరి, బుజ్జి, హరి,కొంగర రాధ, సునీత, వడ్లపూడి రాధ,భూలక్ష్మి, సునీల్‌బాబు, తులసి రాయల్, శంకర్, వినోద్‌రెడ్డి, రామా రావు, మనోహర్, జిలాని పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు నాటు కోళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో డ్వాక్రా సంఘాలకు నాటు కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి యం థామస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్ల పెంపకం వల్ల ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘ మహిళలు ఏపీఎం కవిత సంఘమిత్రాలు పాల్గొన్నారు.



## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడి పిఓ శోభారాణి అన్నారు. వెదురుకుప్పం మండలం చవటకుంట అంగన్వాడీ సెంటర్లో శనివారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తల్లి పాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డకు ఆరు నెలలు నిండేవరకు తల్లిపాలును పట్టించాలన్నారు. డెలివరీ అయిన వెంటనే తల్లిపాలును వీలైనంతవరకు బిడ్డకు తొందరగా పట్టించాలని, ఏడో నెల మొదలు పెట్టిన వెంటనే సప్లమెంటరీ ఫుడ్ను తల్లిపాలుతోపాటు కొనసాగించాలన్న విషయాలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

## 10న గంగ జాతర పట్టణం సభ

**నగరి, మేజర్ న్యూస్:** గత సంవత్సరం గంగజాతర ఘనంగా నిర్వహించుటలో మీ యొక్క సహాయ,సహకారాలు మరువలేనిది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించేందుకు మీ యొక్క అమూల్యమైన సలహాలు , సహాయ సహకారాలు అందించాలని కోరుతూ ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఈశ్వర గుడి యందు నగరి గంగ జాతర పట్టణం సభ నిర్వహించబడును. ఈ సభకు నగరి పట్టణ పెద్దలు, పుర ప్రజలు అందరూ పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. సెప్టెంబర్ 2 వ తేదీన చాటింపు సెప్టెంబర్ 9,10, 12 వ తేదీలలో గంగ జాతర అని నగరి గంగ జాతర నిర్వాహకులు తెలిపారు.



## వన వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## పాఠశాల విద్యార్థులకు పిల్లారి ఫౌండేషన్ విద్యా సమాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పిల్లారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లారి దుర్గాప్రసాద్ కుమార్తె పిల్లారి అమరావతి, కుమారులు శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు నోటు పుస్తకాలు పలకలు, బలపాలు, పెన్సిళ్లు, పెన్నులు 80 మంది విద్యార్థులకు సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెంగయ్య మృతికి నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోనిమాంబేడు గ్రామానికి చెందిన టిటిడి రిటైర్డ్ ఉద్యోగి చంగయ్య ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న జీడి నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి వైద్య విభాగ అధ్యక్షులు కోలార్ ప్రకాష్ ఆ గ్రామానికి చేరుకుని చెంగ య్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చేకూర్చారు.



## నవోదయలో సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వలసపల్లెలోని జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్లు భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.గీతా ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసై అర్హత గల విద్యార్థులు తమ సైట్ ను దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని మెయిల్ లేదా కార్యాలయంకు ఈనెల పదో తేదీలోపు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు తమ దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.

# శ్రీకాళహస్తి స్కిట్ ఇంజనీరింగ్ కాలేజీ పునఃప్రారంభం సంతోషకరం

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి సన్మానం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభం కావడం సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యలంపాటి కోటేశ్వర బాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని ఊరందూరులో కలిసి ఘనంగా సత్కరించి వినాయక ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బొజ్జల సుదీర్‌రెడ్డి బాధ్యతలు చేపటిన అనతికాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయన్నారు. ఇక ఎమ్మెల్యే తండ్రి మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రిక అయిన శ్రీకాళహస్తి స్కిట్ కళాశాలను అనంతపురం జేఎన్‌టీయూతో స్కిట్ కళాశాలను అనుసంధానించడం సంతోషకరమన్నారు. గత వైసీపీ పాలనలో మూతపడిన స్కిట్ కళాశాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్కిట్‌ను పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తన తండ్రి, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసపుత్రిక స్కిట్ కళాశాలకు తిరిగి పునర్జీవం పోశారన్నారు. రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి స్కిట్ కళాశాల మంచి ప్రఖ్యాతి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి స్కిట్ కళాశాల పునః ప్రారంభం కావడంతో సాంకేతిక విద్యను అభ్యసించాలనుకుంటున్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీనియర్ పాత్రికేయులు వీసీ వెంకటయ్య, హరీష్ రాయల్, విశాలాంధ్ర తొట్టంబేడు విలేఖరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పాపా నాయుడుపేట ధర్మరాజులు స్వామి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలో పాపానాయుడుపేటలో ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతిష్టమైన బందోబస్తు కల్పిస్తున్నట్లు సీఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పాపా నాయుడుపేట ప్రముఖులు ఆహ్వాన పత్రికను సీఐకి ఆహ్వానం పలికారు. పాపానాయుడుపేట చేనేత సంఘం సభ్యులు కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు, రవి కుమార్, రోశయ్య, దొర కృష్ణ, మనోహర్ ఈ బ్రహ్మోత్సవాలు ఆగస్టు 1 వతేదీ నుండి 15 తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని శ్రీ దౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి కృపాకటాక్షాములు పొందగలరని కోరారు.



## సుపరి పాలన కార్యక్రమం ద్వారా గ్రామ సమస్యలు పరిష్కారం



ఏర్పేడు, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం మండలంలోని వెంకటంపాలెం, బండివానిపల్లి, పరమాలపల్లి గ్రామంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామంలో ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పున్నారావు, రాఘవేంద్ర, కేశినేని సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, మహేష్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు ,జగదీష్, కృష్ణయ్య, చిరంజీవి, తంగావేలు, చలపతి, ప్రవీణ్, నరేష్, పి. హరిక్రిష్ణ, మల్లిఖార్జున్, మాధవయ్య, క్రిష్ణవేణి, హంస, రాజగోపాల్, కేకే రమణయ్య, రచటి సుబ్రహ్మణ్యం, హరి, జయప్రకాశ్ నారాయణ, మునయ్య, రాజగోపాల్, మనోహర్ నాయుడు జి. సుబ్బు యాదవ్. మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వెంకటంపాలెం, బండివానిపల్లి, పరమాలపల్లి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** తల్లిపాల సంస్కృతిని రక్షించుకుకుని మనందరి బాధ్యతగా తీసుకుందామని నాయుడుపేట ఐసీడి ఎస్ ప్రాజెక్ట్ సిడిపీఓ ఉమా మహేశ్వరీ అన్నారు.శనివారం తల్లిపాల వారోత్సవాలను మండలంలోని తల్వాయిపాడు ప్రి ప్రైమరీ స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. పిల్లల తల్లిపాల విశిష్ఠతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టించాలన్నారు. 6 నెలల వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని అన్నారు. తల్లి పాలపై అపోహాలకు లోను కావద్దన్నారు. తల్లి పాలు అమృతమన్నారు. కార్యక్రమంలో ఐసీడీస్ సూపెర్వైసర్ సాయి లక్ష్మి,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2025లో భాగంగా తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యల పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 ఏళ్ల సర్వీసు కల్గిన అర్హులైన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను ఈనెల 8వ తేదీలోపు ఆయా ఉప విద్యాశాఖాధికారుల కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## ఏనుగు దాడిలో గాయాలపాలైన రైతుకు ప్రభుత్వం ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఏనుగు దాడిలో గాయాలపాలైన రైతుకు ప్రభుత్వం తరుపున ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతులు మీదుగా వైద్య ఖర్చులకు 1,87,000 వేల రూపాయలు చెక్కును అందజేశారు. శాంతిపురం మండలం,తులసి నాయనపల్లి గ్రామానికి చెందిన వి.కృష్ణమూర్తి అనే రైతు పొలం వద్ద పంటకు కాపలా ఉండి, గుడిసెలో నిద్రిస్తూ ఉండగా రాత్రి సమయంలో అడవి ఏనుగు అతని పై దాడి చేసి గాయపరచడమైనదని తెలిపారు.ఇతనికి ప్రభుత్వం తరుపున వైద్య ఖర్చులకు గాను కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 1,87,000/- వేల రూపాయలు మంజూరు చేయడమైనదని అటవీశాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతిపురం మండలం టిడిపి అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కౌన్సిలర్ జిమ్ దాము, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ జాకీర్ బాషా, ఎఫ్ఆర్ఓ ఆర్.జయశంకర్, డిఆర్ఓ షమీర్ భాష మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ త్రివర్ణ పతాక నిర్మాత పింగళి ధన్యజి విబీపి.ఆర్.టి

**యాదమరి, మేజర్‌న్యూస్:** జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య. ఆయన జయంతి సందర్భంగా పిఆర్‌టియు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, జిల్లా ఉపాధ్యక్షురాలు జె.హిమబిందు అన్నారు నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మహామనీషి పింగళి వెంకయ్య. జాతీయ పతాక నిర్మాత శ్రీ పింగళి వెంకయ్య మన ఆంధ్రుడవ్వటం, మనం చేసుకున్నఅదృష్టం.దేశం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఈ మహనీయుని నిత్యం మనం స్మరించుకోవాలి. ఎంతోమంది మహనీయుని జీవిత చరిత్రను బాలబాలికలకు పాఠ్యాంశంగా చేయాలని వారు అన్నారు. గాంధీ కోరిక మీద జాతీయ త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన తెలుగు తేజం పింగళి వెంకయ్య ధన్యజీవి పింగళి వెంకయ్య. నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మహామనీషి పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సంగ్రామంలో పింగళి వెంకయ్య పాత్ర ఎనలేనిది. మన ఆంధ్రుడవ్వటం, మనం చేసుకున్న అదృష్టం.

## వరి రైతులకు శిక్షణ తరగతులు

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మండలంలోని తల్లంపాడు సచివాలయ పరిధిలో వరిలో సమగ్ర సస్యరక్షణ అంశం మీద రైతులకు పీఎం -ఆర్ కెవివై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డిఆర్‌సి తిరుపతి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఖరీఫ్ సీజన్ నందు వరిలో సమగ్ర సస్యరక్షణ ఆవశ్యకతను లాభాలను వివరించారు. రసాయనాలు పిచికారీ ద్వారా పురుగులు తెగుళ్ళ నియంత్రణను రైతులు ఆఖరి అస్త్రంగా మాత్రమే ఆచరించాలి అని అభిప్రాయపడ్డారు. మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయ మాట్లాడుతూ రైతులందరూ వరిలో సస్యరక్షణ అవలంబించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చు అన్నారు. మండల వ్యవసాయాధికారి కిరణ్మయి మాట్లాడుతూ రేపు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల క్రింద పట్టా ఉన్న రైతులందరికీ 7000 వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు తమ సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో వీక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





# పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నాయకులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా వందశాతం పూర్తి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంపై ఎమ్మెల్యే శనివారం సాయంత్రం నియోజకవర్గంలోని క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్లస్టర్, డివిజన్ బూత్‌ల వారీగా సమీక్ష నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నియోజకవర్గంలో చాలా వరకు పూర్తి చేసిన ఆ మేరకు యాప్ లో అప్లోడ్ చేయకపోవడంతో రాష్ట్రస్థాయిలో నియోజకవర్గ వెనకబడిందన్నారు. క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్‌లు, సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో అప్లోడింగ్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించి అధిష్టానం నుంచి వచ్చే ప్రతి ఆదేశాన్ని క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలని, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలన్నారు. ఆన్ లైన్ ప్రక్రియ తక్కువగా జరిగిన డివిజన్లపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, అధికార ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# వెన్న అలంకారంతో దర్శనమిచ్చిన శనేశ్వర స్వామి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యాబై రాళ్ల మరవ వద్ద వెలసిన శ్రీ శనేశ్వరస్వామికి శ్రావణ మాసం రెండో శనివారం సందర్భంగా శని భగవానుని ఉదయం అర్చకులు అభిషేకించి ద్రాక్ష జీడిపప్పు వెన్నతో ప్రత్యేక అలంకారం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శనేశ్వర నామస్మరణలతో ఆలయ ప్రదక్షిణలు చేసి భక్తిశ్రద్ధలతో నువ్వుల దీపాలను వెలిగించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత" అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం మరియు మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొదటి శనివారం తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, దినేష్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, గంధం శ్రీను, నవీన్, రమేష్ బాబు, మనీ, సాయి, ముని చంద్ర పాల్గొన్నారు.



# విద్యార్థి సంఘం ప్రకటన అసత్యం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల క్యాంటీన్ లో సిగరెట్లు, గుట్కాలు విక్రయం దారుణమని భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ ఇచ్చిన ప్రకటన అసత్య ఆరోపణని ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ ఒక ప్రకటనలో ఖండించారు.కళాశాలకు క్యాంటిన్ లేదనే విషయాన్ని విద్యార్థి సంఘాలు అర్థం చేసుకోవాలని కోరారు.

**స్టోర్‌ను తొలగించాలి :** ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రహరీ గోడకి ఆనుకొని ఉన్న ప్రొవిజన్ స్టోర్ లో సిగరెట్లు గుట్కాలు విక్రయిస్తున్నారని, అయితే దీనిని వెంటనే తొలగించాలని ప్రిన్సిపల్ సత్యనారాయణ ను వినతి అందజేసి విజ్ఞప్తి చేశామని భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ చెప్పారు. ఎస్ జి ఎస్ పేరుతో బయట వ్యక్తులు షాపును ఏర్పాటు చేసి అందులో సిగిరెట్లు గుట్కాలు విక్రయిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీని ద్వారా విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతారని, వెంటనే టీటీడీ అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ ఆ షాపును తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందులో మాల మహానాడు, విద్యార్థులు సుకుమార్, వాల్మీకి, వినుత ఉన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో 8న వరలక్ష్మీ వ్రతం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ ఆధ్వర్యంలో ఈనెల 8న వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు పూజలో పాల్గొనే మహిళల భక్తులకు పసుపు దారం కుంకుమ గాజులు కంకణము అందజేస్తామన్నారుమహిళా భక్తులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో నిరుద్యోగ సమస్య తీరుస్తా

**- ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్**





**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామని ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండ ర్లు, తల్లికి వందనం కింద చదివే పిల్లలందరికీ 15 వేల రూపాయలు నగదు జమ చేయడం, ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత చంద్రబాబుది అన్నారు. రైతుల అందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి దపాల వారీగా రూ.20,000 కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు మొత్తం రూ.7వేలు రైతులకు వ్యక్తిగత ఖాతాలో జమ చేసింది. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 36,47 మంది రైతులకు 24 కోట్ల 32 లక్షల అరవై మూడు వేల రూపాయలు మన నియోజకవర్గానికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మరియు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు , బిజెపి నాయకులు నడింపల్లి యువరాజు, రాజేంద్ర, నాయకులు రుద్రప్ప నాయుడు, లోకనాథరెడ్డి, కిషన్ చంద్, జయశంకర్ నాయక్, రవి యాదవ్, రవికుమార్, ప్రసాద్ రాయల్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, ఆరు మండలాలు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఎంపీడీవో చంద్రమౌళి తాసిల్దార్ నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ ఆరు మండలాలు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు హేమలత, వనిత, భవాని, కుసుమ, సుధాకర్, ఢిల్లీ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాండవులపై పగతో లక్కాగృహ దహనం

**- ప్రేక్షకులను ఆలోచింపజేసిన వారణావతం**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహాభారత కథలో లక్క గృహ దహనం పాండవులపై పగతో కౌరవులు సాగించిన విధానాన్ని హరికథ భాగవతారిణి జ్యోష్ణా వీనుల విందుగా ఆలాపించారు. మండలంలోని ఎన్ఆర్ కమ్మపల్లిలో నిర్వహిస్తూ ఉన్న 59వ మహాభారత వార్షికోత్సవంలో మూడవ రోజు అయిన శనివారం పగటిపూట మధ్యాహ్నం వారణావతం హరికథ ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ప్రధాన అర్చకులు హరి ఆచారి, అర్చకులు అరవింద్ ఆచారి బృందం ద్రౌపతి మాతకు పవిత్ర శుద్ధ జలంతో ప్రత్యేక పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం హరికథ భాగవతారిణి జ్యోష్ణా అన్నదమ్ముల బిడ్డలైన కురుపాండవుల మధ్య ఏర్పడ్డ పోటీ తత్వాన్ని వివరించారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పౌరాణిక నాటకం రూపంలో వారణావతంను ప్రదర్శించారు.ఆలయ ధర్మకర్త రమేష్ బాబు గ్రామ పెద్దలు అన్ని కార్యక్రమాలను సజావుగా చేరుకున్నట్లు ఏర్పాటు చేశారు. తిమ్మరాజుపల్లికి చెందిన ఒంటెల సిద్దయ్య, వడ మాల పేటకు చెందిన ఢిల్లీ ప్రసాద్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణకు ఉభయ దారులుగా వ్యవహరించారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వెదురుకుప్పం ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పచ్చికాపలం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ నిల్వలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ దామోదరం, వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ప్రత్యూష, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సిఆర్పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 10న కృష్ణం వందే జగద్గురుమ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా ఈనెల 10వ తేదీన కృష్ణం వందే జగద్గురుమ్-2025 డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం వర్సిటీలో వీసీ జీఎస్ ఆర్ కృష్ణమూర్తి, నిర్వాహకులు ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అన్నమయ్య డ్యాన్స్ అకాడమీ, అపుస్మా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో నగరంలోని పలు పాఠశాల విద్యార్థులు భగవద్గీత పారాయణ నృత్య గానం చేయనున్నారు. వందల మంది పాల్గొనే ఈ కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో నమోదు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో వీసీతో పాటు ఆర్కే విద్యాసంస్థల అధినేత డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, అన్నమయ్య డ్యాన్స్ అకాడమి అధినేత డాక్టర్ శ్రీరామాబాబు, శశికుమార్ పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయాన్ని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేశవ కుప్పం పంచాయతీలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయాన్ని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీష్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సోమవారం ఉదయం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ హాజరు కుంభాభిషేక మహోత్సవానికి మరియు పాలసముద్రం ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామస్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు యువరాజు, జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఉద్యోగాలకు అన్నదమ్ములు ఎంపిక

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమతం పల్లి గ్రామానికి చెందిన రైతు రామప్ప కుమారులు గంగిరెడ్డి మునిరాజులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారుశుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్స్ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తన ఇద్దరు కుమారులు పోలీస్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల రైతు రామప్ప తమ ఆనందం వ్యక్తం చేశారు ఒకేసారి ఇద్దరు పోలీస్ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని గంగిరెడ్డి, మునిరాజు పేర్కొన్నారు.



# హౌసింగ్ అధికారులతో సమావేశం- కమిషనర్

**పలమనేరు మేజర్ న్యూస్:** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హౌసింగ్ కార్యక్రమంపై శనివారం మధ్యాహ్నం 4 గంటలకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన అన్ని వార్డు సచివాలయాలు, సెక్రటరీలు హౌసింగ్ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ప్రోగ్రాం కు సంబంధించి గృహ నిర్మాణాలు పూర్తికాని వారిచే నిర్మాణలు త్వరగాపూర్తి చేయాలని వివిధ స్టేజీలలో ఉండి గృహ నిర్మాణాలు పూర్తి చేయని లబ్ధిదారులకు తగిన సూచనలు ఆదేశాలు ఇచ్చి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఇంకను నిర్మాణాలు మొదలు పెట్టని లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి సదరు లబ్ధిదారులకు కేటాయించిన హౌసింగ్ ప్లాట్ ను రద్దు పరచుటకు అధికారులకు సిఫారసును చేయబడునని తెలిపారు. పట్టణంలోని ఆస్తి పన్నులకు సంబంధించి ఇంకను పన్ను పరిధిలోకి రాణి ఆస్తులను కాళీ స్థలాలు ప్రభుత్వ భవనాలకు ఆస్తి పన్ను మదింపు చేయవలసినదిగా పురపాలక సంఘం రెవెన్యూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహ ప్రియా, టి పి ఎస్ ఇందిరా, మెప్మా ఎం. ఎం బాబా, అన్ని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా గ్రేవ్ కేసులు పూర్తి చేయాలి

## ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలి.. గ్రేవ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** గ్రేవ్ కేసులను చేదించేందుకు ఒక ప్రణాళిక బద్ధంగా ఈనెలాఖరులోపు పూర్తి చేయాలని ఎస్పీ హర్షవర్ధన రాజు పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని అతిథి గృహంలో ఆరు నెలల నేరాలపై పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ సమయం ఉన్నప్పుడే కష్టపడి పనిచేస్తే విధి నిర్వహణలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందన్నారు. పోలీస్ అధికారులు ప్రతి సబ్ డివిజన్లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌తో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రేవ్ కేసులను తగ్గించే విధంగా దృష్టి సారించాలని, ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేక స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి గ్రేవ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులో పురోగతి కనపర్చాలన్నారు. పోలీస్ సిబ్బం అన్ని వర్గాలతో మాట్లాడాలన్నారు. పిల్ల దొంగతనాల కేసులను పొరటి కట్టిన పరిష్కరించాలని గతంతో పోలిస్తే చాలావరకు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇటీవల కాలంలో 75 మంది పాత నేరస్తులను అరెస్టు చేశామన్నారు. జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై నిరంతరం నిగా పెట్టాలన్నారు. విసేబుల్ పోలీసింగ్ నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రతి ఒక్క ఆఫీసర్ నెలకు మూడు కేసులు చేదించే విధంగా ప్రణాళికలు రూపొంంచి వాటిని అమలు చేసే విధంగా కార్యాచరణ చేయాలన్నారు. వైట్ కలర్ నేరాలు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా గంజాయి మాదకద్రవ్యాలపై కాలేజీలు స్కూళ్లలో అవగాహన కార్యక్రమాల కోసం ఈగల్ క్లబ్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలకు సంబంధించిన విద్యార్థులలో అవగాహన ఇప్పటికే కల్పిస్తున్నామని చెప్పారు. గంజాయి సేవిస్తున్న వారితో పాటు గంజాయి వికరిస్తున్న అనేకమంని అరెస్టు చేస్తున్నామని ఎన్ఫోర్స్మెంట్ మరింత పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సంధ్య, కేదారినాథ్, జయశంకర్, ప్రేమ సాగర్, నిర్మల కుమారి, శిరీష, అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, రామకృష్ణ, అన్ని సబ్ డివిజన్లోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడత విడుదల

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకాల మండలం లో మూడు కోట్ల 52 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద 5029 మంది లబ్ధిదారుల రైతులకు వారి ఖాతాలో జమ చేస్తున్నామనీ, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్ తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండపం కే.వడ్డేపల్లి లో రైతు సేవ కేంద్రంలో నందు అన్నదాత సుఖీభవ పీ.ఎం కిసాన్ మొదటి విడత పథకాన్ని జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్,జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి,టిడిపి నేత బొల్లినేని మహేష్ కుమార్,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రితో కలిసి ప్రారంభించారు.



జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాకాల మండలంలో మూడు కోట్ల 52 లక్షల రూపాయలు పెట్టుబడి సాయం కింద 5029 మంది లబ్ధిదారుల రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన రైతులకి వెబ్లాండ్‌లో ఆధార్ అనుసంధానం లేని వాటికి లింకు లేని వారు లింక్ చేసుకోవాలని తెలిపారు. మ్యుటేషన్ సంబంధించిన పనులను త్వరితగతన పూర్తిచేయాలని అర్హులైన లబ్ధిదారుల రైతులకు లబ్ధి చేకూర్చేలా చూడాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. మండలంలో లబ్ధిదారులైన ఏ రైతు కూడా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందలేదని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారితో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కళ్యాణ్, వ్యవసాయ అధికారి కుమారి,సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అవధాన బాల భాస్కరం పుస్తక పరిచయం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** అవధాన విద్యలోని పలు రకాల విన్యాసాలకు నిలయం అవధాన బాల భాస్కరం పుస్తకమని తిరుపతికి చెందిన శతావధాని, ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్‌శర్మ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అవధాన బాలభాస్కరం పుస్తకాన్ని ఆవిష్కరించారు. శతావధాని ఉప్పలధడియం భరత్‌శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తాను దేశ విదేశాల్లో 3శతావధానాలు, 87 అష్టావధానాలు నిర్వహించానన్నారు. అందులో



భాగంగా మొదటి యాభై అష్టా వధానాలను అవధాన బాలభాస్కరం పేరుతో పుస్తకరూపంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ పుస్తకాన్ని గత నెల 25,26,27 తారీకుల్లో తనకు గురువు అయిన త్రిభాషా మహా సహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్ వారణాసిలో నిర్వహించిన శతావధానంలో ఆవిష్కరించారన్నారు. కాగా తెలుగుభాష పట్ల మక్కువ గల విద్యార్థులకు, తిరుపతి ప్రజలకు ఈ అవధాన బాలభాస్కరం పుస్తకాన్ని పరిచయం చేస్తున్నామన్నారు. అవధాన బాలభాస్కరం పుస్తకాన్ని ప్రదర్శించి, వివరాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అవధాన బాల భాస్కరం పుస్తక ప్రచురణకు ఆర్థిక, హార్దిక సహకారం అందించిన ఏఐసీసీ సభ్యురాలు కిడాంబి ప్రమీలమ్మ, శ్రీచక్ర హాస్పిటల్స్, వుడ్బైడ్ హెూటల్స్ అధినేత డాక్టర్ అర్చన,పుస్తకానికి ముందుమాట రాసిన శతావధాని ఆముదాల మురళి పాల్గొన్నారు. శతావధాని భరత్ శర్మ వారిని శాలువాలతో సత్కరించారు.

# గ్రాప్లింగ్‌లో వడమాలపేటకు జాతీయ పథకాలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** జూలై 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జాతీయ గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్తీష్‌గడ్ రాష్ట్రం బిలాస్పూర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వడమాలపేట విద్యార్థులు చేతన్ సాయి 9వ తరగతి, 50 కిలోల విభాగంలో, ప్రణతి 8వ తరగతి 34 కిలోల విభాగంలో రాణించి వెండి పతకాలను సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణా నవనీతం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# నేడు జరగనున్న యుపీఎస్సీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి : డీఆర్ఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ నెల 3 న జరగనున్న యుపీఎస్సీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ పరీక్ష, 2025 నిర్వహణ కు పగడ్భందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలియజేసారు. యుపీఎస్సీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ పరీక్ష, 2025 పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైసన్ అధికారులు సంబందిత ఆదికారులతో శనివారం ఉదయం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్ఓ నరసింహులు సమీక్ష సమావేసము నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మొత్తము 2 పరీక్ష కేంద్రాలలో 641 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. యుపీఎస్సీ సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్స్ పరీక్ష, 2025 పరీక్షలు పేపర్-1 ఉ.10 గంటల నుంచి మ. 12.00 గంటల వరకు, పేపర్ -2 మ. 2 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్ధి తప్పని సరిగా గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని లేనిచో పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్ధం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



**పరీక్షా కేంద్రముల వివరాలు**

శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి. శ్రీ పద్మావతి ఉమెన్స్ జూనియర్ కాలేజ్, (వింగ్-ఏ), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ పక్కన, తిరుపతి. ఈ కార్యక్రమంలో యేపీఎస్సీ అబ్జర్వర్ న్యూఢిల్లీ నుండి శరద్ కుమార్ శ్రీవాస్తవ, జాయింట్ సెక్రటరీ, శివ కుమార్, సెక్షన్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డ్ సభ్యులుగా నాగేశ్వరరాజు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఎంఎం విలాసం పంచాయతీ గుట్ట కింద ఇండ్లు గ్రామానికి చెందిన జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వ రాజును రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు సభ్యులుగా నియమితు లైనప్పుడు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి ఎంపికైన నాగేశ్వరరాజు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి గంగాధర్ నెల్లూరు జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు పొన్నా యుగంధర్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రదీప్‌కుమార్ ఆనంద్‌కు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ మనస్తత్వం శాస్త్ర విభాగంలో పరిశోధన చేస్తున్న అమరరాజా సంస్థలో సైకాలజిస్ట్ గా పనిచేస్తున్న బి.ప్రదీప్ కుమార్ ఆనంద్ కు డాక్టరేట్ ఇస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి రాజమాణిక్యం ప్రకటించారు. ఆయన సైకాలజీ విభాగ విశ్రాంత ఆచార్యులు వి.శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో "సైకో సోషియల్ ఫ్యాక్టర్స్ ఇన్ఫ్లూయన్సింగ్ ఓటింగ్ బిహేవియర్" అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకుగాను బి.ప్రదీప్ కుమార్ ఆనంద్‌కు డాక్టరేట్ ప్రధానం చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధ్యా పకులు పరిశోధకులు, అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలో ఏర్పాటై ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల గ్రౌండ్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భూమి అధిక ఉష్ణోగ్రతకు గురవుతుందని, మొక్కల నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని, రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా విరివిగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాఘవరెడ్డి, వాసు గౌడ్, సనత్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, గిరిబాబు, కృష్ణంరాజు, లక్ష్మీనారాయణ, శివకుమార్, కృష్ణారెడ్డి, హెచ్ఎం భారతి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నారాయణ టెక్నో స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, జివిఎస్ స్కూల్, తదితరులు కూడ మొక్కలు నాటే కార్యక్రమం ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీలు చేశారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకి భారతరత్న

**గూడూరు, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు, తెలుగువాడు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకి భారతరత్న ఇచ్చి ఆ మహనీయుని గౌరవించాలని భారతీయ శిక్షణ మండల్ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దేశి రెడ్డి ప్రజేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. చిల్లకూరు మండలం పాలిచర్ల వారి పాలెం ఉన్నత పాఠశాలలో పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పింగళి వెంకయ్య చిత్రలేఖన పోటీ పింగళి జీవిత చరిత్రపై ,వ్యాసరచన, ఉపన్యాసాలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అనసూయ, చంద్రశేఖర్, మాధవయ్య, లావణ్య, సంధ్య, లీల, నాగభూషణమ్మ, సుగుణ, విద్యుల్లత, రవీంద్ర, డివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు గుర్తింపు కార్డులు అన్ని విధాలా ఉపయోగకరం

**-రిటైర్డ్ ఎండీఓ రంగయ్య గారి గోపాలకృష్ణయ్య**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చదువుకుంటున్న విద్యార్థులకు ఆ పాఠశాలకు చెందిన గుర్తింపు కార్డులు (ఐడెంటిటీ కార్డ్స్) అన్ని రకాలుగా ఉపయోగకరమని విశ్రాంత మండల అభివృద్ధి అధికారి రంగయ్య గారి గోపాలకృష్ణయ్య అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక పట్నాలు వీధిలోని నగరపాలక ఆదర్శ పాఠశాల నందు 90 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో తయారు చేయించిన ఉచిత గుర్తింపు కార్డులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు ఎవరైనా దారితప్పిన ఎడల అటు పాఠశాలకు,ఇటు విద్యార్థులు ఇంటికి సకాలంలో చేరుకోవడానికి ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయన్నారు. మనకు ఉన్నదాంట్లో కొంత మేరకు పేదలకు,అనాథలకు అవసరమైన సహాయం చేస్తే అందులో ఉన్న ఆనందం మరి ఎందులోనూ లేదన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భీమినేని మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ.. సేవ అనేది భగవంతుడి ప్రతిరూపమని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో కొంత సమాజసేవకై వినియోగించినట్లయితే ధనిక,పేద వర్గాల మధ్య అంతరం తగ్గి అందరూ సుఖసంతోషాలతో ఉండడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.విద్యార్థులకు ఉచితంగా గుర్తింపు కార్డులు అందజేసిన రంగయ్య గారి గోపాలకృష్ణయ్యకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్నాలు వీధి ప్రతినిధులు పవన్ కుమార్,రజిని,రూప్ సాగర్,నాగరాజు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ముబారక్ భాషా,పాఠశాల ఉపాధ్యాయులు శారదా వేణి, మేరీ,హిమబిందు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్టం: సిడిపిఓ మెహబూబి

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు ఒక టీకా లాంటిదని, ఆరోగ్యానికి శ్రేష్టమని వ్యాధి నిరోధక శక్తి పెంచే విధంగా ఉంటాయని గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబీ పేర్కొన్నారు. శనివారం గూడూరు మండలం చెన్నూరు సెక్టార్ లోని చెన్నూరు 2వ హరిజనవాడ అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం తల్లి బిడ్డలకు గర్భవతులకు ఆరోగ్యానికి బలవర్ధకమైనదని వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని అందించే పౌష్టికాహారంతో బిడ్డతోపాటు తల్లులకు కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ తెలిపారు. పౌష్టికాహారాన్ని తీసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్ పి శివ జ్యోతి. అంగన్వాడి కార్యకర్తలు పి మేరీ ప్రసన్న, జ్యోతి, డి కామాక్షమ్మ, వై కామాక్షమ్మ, ఆయాలు గర్భవతులు, బాలింతలు, బిడ్డల తల్లులు పాల్గొన్నారు.

## చిల్లకూరు అంగన్‌వాడిలో తల్లిపాల వారోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు బిడ్డకు పట్టడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం తల్లి బిడ్డలకు గర్భవతుల ఆరోగ్యానికి బలవర్ధకమైనదని వ్యాధి నిరోధిక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని అందించే పౌష్టికాహారంతో బిడ్డతోపాటు తల్లులకు కూడా శారీరక ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుకమ్మ, అంగన్వాడి కార్యకర్తలు ఇందిర. పెంచలమ్మ, ఆశలు, ఆయాలు గర్భవతులు, బాలింతలు, బిడ్డల తల్లులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తల్లిపాల సంస్కృతిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసోసియేట్ డా.ఇ.కోన ప్రభ తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థునులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాలు ప్రాముఖ్యత తెలియజేయడంతో పాటు అవగాహన అవసరమని తెలియజేశారు. తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా తల్లి శిశువును రక్షించుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక ఆగస్టు ఒకటి నుంచి ఏడవతది వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లి వారోత్సవాలు చేపడుతున్నారని తెలియజేశారు. ముర్రుపాలు శిశువుకు మొట్టమొదటి వ్యాధినిరోధక టీకా అన్న విషయంపై అవగాహన అవసరమని పేర్కొన్నారు. దీని ద్వారా శిశువుల మరణాల రేటు గాననీయంగా తగ్గుతాయన్న విషయం అధ్యయనాలు వస్తున్నాయని తెలిపారు. తల్లిపాల వారోత్సవాల చరిత్ర, ప్రాముఖ్యత థీమ్, తల్లిపాల ద్వారా తల్లి బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ప్రసూతి ప్రయోజనాల (సవరణ) చట్టం 2017 మొదలైన అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థునులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసిస్టెంట్ డా.ఇంద్రాణి విద్యార్థునులు పాల్గొన్నారు.






## తల్లిదండ్రులు జన్మనిస్తే..వైద్యులు పునర్జన్మనిస్తారు

**–ఎస్వీయు విసి ఆచార్య సిహెచ్.అప్పారావు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మన తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ నిస్తారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు అన్నారు.శనివారం అమరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాలలో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్వీ యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సర్ ఆచార్య అప్పారావు ప్రారంభించారు.వైస్ ఛాన్సర్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే దేవుళ్ళగా పూజించే డాక్టర్లు పునర్జన్మనిస్తారని అత్యవసర సమయాలలో రోగులకు రక్తం అవసరమైనప్పుడు దాతలు ముందుకు వచ్చి ఉచితముగా రక్తాన్ని ఇవ్వడం ఆనందదాయకమని . మానవతావాదినటువంటి అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ తిప్పారెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తిప్పారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం ముఖ్యమని రోగుల యొక్క ప్రాణాలను కాపాడడంలో యువకులు ముందుకు రావడం శుభ పరిణామమని అమరా హాస్పిటల్ వారు తమ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా తమ కళాశాలలో న్యాయవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్సాహంతో రక్తాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వైస్ ఛాన్సర్ ఆచార్య అప్పారావును కళాశాల యాజమాన్యం శ్రీవారి ప్రతిమ దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమర్ రాజా హాస్పిటల్ పేథాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్,ఏజీఎం శ్రీధర్,చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ బెహరా,కళాశాల సెక్రెటరీ లక్ష్మీ ప్రశస్త తో పాటు అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**– ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తగ్గుతున్న అడ్మిషన్లు**
**– ఇంచార్జ్ డి ఐ ఈ ఓ దయానంద రాజు**



**పుంగనూరు మేజర్‌న్యూస్:** బస్సు సౌకర్యం లేక పోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక పిసిఆర్ కళాశాల ప్రాంగణం నందు గల డిఐఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం లోని బసవరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదే ప్రాంతంలోని మహిళా జూనియర్ ప్రభుత్వం కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని, ఈ రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సుమారు ఒక కోటి రూపాయలు వెచ్చించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారుతున్నదని అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు ఉన్న రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. రాజు పల్లి, కరసనపల్లి, ముత్తుకూరు, గూడూరు పల్లి, పెద్ద వెలగటూరు, అప్పనపల్లి, , లక్కనపల్లి ప్రభుత్వ పాఠశాల నుండి పుంగనూరు బైరెడ్డిపల్లి మార్గములో గల బసవరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాలలకు విద్యార్థులు వస్తుంటారు. ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. బసవరాజు జూనియర్ కళాశాల ప్రాంగణంలో సుమారు ఏడు ఎకరాల స్థలం కలదని, ఇందులో హాస్టల్ సదుపాయం కల్పిస్తే విద్యార్థులు స్థానిక ప్రదేశంలో ఉంటూ విద్యాభ్యాసం చేసుకునేందుకు వెసులుబాటుగా ఉంటుందని తెలిపారు

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ప్రారంభోత్సవం



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు రూరల్ మండలంలోని పెంగరగుంట గ్రామం నందు నియోజకవర్గస్థాయి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ విద్యా ధరి, డి సి సి బి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో భవాని, విష్ణువర్ధన్ రెడ్డి హాజరైనారు. నియోజకవర్గంలోని రైతులకు 38368 గాను25. 83 కోట్ల రూపాయలు ఈ పథకం క్రింద రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన మెగా చెక్కును పై తెలిపిన వారు ప్రజాప్రతినిధులతో కలసి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇన్బునాదం , ఎంపీడీవో భాస్కర్, టిడిపి మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ వెంకట్ మునిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, రైతు సంఘం అధ్యక్షుడు జగదీష్ నాయుడు, ఐదు మండలాల పి ఏ సి ఎస్ చైర్మన్లు, ప్రసాద్ నాయుడు,జనసేన రూరల్ ప్రెసిడెంట్ నాగరాజ్, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, ఏవో సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం రెండవ కాన్వకేషన్ డే




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ధృడ సంకల్పానికి, పట్టుదలకు మానవ సేవకు మరో పేరు మోహన బాబు విశ్వవిద్యాలయం అని రాజ్యసభ సభ్యులు ప్రఫుల్ పటేల్ అన్నారు.చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్ లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయం 2వ కాన్వకేషన్ డే, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల 14 వ గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రఫుల్ పటేల్ పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత హిందీ అకాడమీ చైర్మన్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. అతిథులకు యంబియు ఛాన్సర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో ఛాన్సర్ మంచు విష్ణు, వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ నాగరాజ రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి,రిజిస్ట్రార్ డాక్టర్ సారధి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్సిసి విద్యార్థులు బ్యాండ్ మేళంతో అతిథులను సభా వేదిక వద్దకు తీసుకుని వెళ్లారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రఫుల్ పటేల్ మాట్లాడుతూ మోహన్ బాబు విలక్షణమైన సినీ నటుడే కాక ఓ గొప్ప విద్యాసంస్థల అధినేతగా పేరు గడిచారని చెప్పారు. మంచు విష్ణు కు సరి అయిన పోటీ దారు మంచు మోహన్ బాబు అని చెప్పి అందరిని నవ్వించారు. విద్యను వ్యాపార ధ్వనిలో కాక సేవాభావంతో పేద విద్యార్థులకు కూడా చదువుకునే అవకాశం కల్పించడం మోహన బాబు విశ్వవిద్యాలయం ప్రత్యేకతగా చెప్పవచ్చన్నారు. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా మోహన్ బాబు విశ్వవిద్యాలయం పేరు సంపాదించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. మోహన్ బాబు మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు రూపాంతరం చెందిందని తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం ద్వారా ప్రముఖులైన ఇద్దరికీ గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రో ఛాన్సర్ మంచు విష్ణు మాట్లాడుతూ చదువును ఒక మహా యజ్ఞం గా భావించి మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో పేద విద్యార్థులతో పాటు అన్ని వర్గాల వారికి విద్యను అందిస్తున్నట్లు వివరించారు.ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆనందన్ శివమణికి, విశిష్ట రాజకీయ నాయకుడు, ప్రముఖ పాత్రికేయుడు మహారాష్ట్రకు చెందిన లోక్ మత్ పత్రిక అధ్యక్షుడు విజయ్ జవహర్ దార్డాలకు మోహన్ బాబు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ల ను అందించింది.యంబియు ద్వారా 866 మంది విద్యార్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజ నుండి1698 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఇంత పెద్ద మొత్తంలో విద్యార్థులు పట్టాలు అందుకొని బాహ్య ప్రపంచంలోకి వెళుతుండటం ఎంతో ప్రశంశనీయమని అతిథులు కొనియాడారు.

## ఎన్టిఆర్ భరోసా కొత్త పెంక్షన్స్‌ల పండుగ



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణం లోని సత్య సాయి కళ్యాణ మండపంలో శనివారం ఎన్టీఆర్ భరోసా కొత్త పెంక్షన్ల ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది , నియోజకవర్గం లోని తడ , సూళ్లూరుపేట,దొరవారిసత్రం మండలాలకు చెందిన కొత్త పెన్స్ న్ లబ్ధిదారులకు మంజూరైన పెంక్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతులు మీదుగా పంపిణి చేశారు, ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలా జరిగింది. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు రావడంతో తిరునాళ్ళకు వచ్చే విధంగా గుంపులు గుంపులుగా తరలివచ్చి కొత్త పెంక్షన్లను అందుకోవడం జరిగింది, అనంతరం వేదిక పై జరిగిన సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా జ్యోతిని వెలిగించి , ఎమ్మెల్యే విజయశ్రీ చేతులు మీదుగా ప్రారంభించారు , వ్యవసాయ శాఖా అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆమె చేతులు మీదుగా నియోజకవర్గం లోని రైతులకు అన్నదాత సుఖీభవ నగదు చెక్కును రైతులకు అందజేశారు,అలాగే డ్రోన్లు, విత్తనాలు కూడా పంపిణి చేయడం జరిగింది,ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ కిరణ్మయి, టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి ,ఏ. యంసి.ఛైర్మన్ ఆకుతోట రమేష్,కార్యదర్శి ఎ.జి. కిషోర్ , టీడీపీ నేతలు బిజెపి కన్వీనర్ తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ ,జిల్లా కార్యదర్శులు బెజవాడ విజయమ్మ,రాచర్ల కృష్ణమూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

## సిట్ దర్యాప్తు కోరడం నేరమా.?

**– అన్నమయ్య జిల్లా ఎస్పీ నిరంకుశత్వంపై ప్రభుత్వం స్పందించాలి**
**– మీడియా సమావేశంలో వీసీకే, బిఎస్పీ, ప్రజా సంఘాల డిమాండ్**



**వి.కోట మేజర్‌న్యూస్:** మదనపల్లె రూరల్ మండలం, బుద్ధునికొండపై బుద్ధుడి విగ్రహం తలనరికి ధ్వంసం చేసిన దుర్ఘటనపై దర్యాప్తుకు, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం నేరమా.? అని, శుక్రవారం వి.కోటలో జరిగిన మీడియా సమావేశంలో బహుజన పార్టీలైన వీసీకే, బీఎస్పీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలు ప్రశ్నించారు. చిన్నపిల్లల ఆటలో బుద్ధుడి విగ్రహం తల విరిగిపోయిందని, ఇది ఇద్దరు ముస్లిం మైనర్ పిల్లలు చేశారని, వారిలో ఒకరికి మతిస్థిమితం లేదని, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో చెప్పారని, అది నమ్మేవిధంగా లేకపోవడంతో, తాము సిట్ దర్యాప్తు కోరుతున్నామని, అలాకోరడం కూడా పెద్ద నేరమైనట్లు ఎస్పీ ఆగ్రహంతో ఊగిపోతున్నారని, ఆయన ఎందుకలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పులనే సవాల్ చేస్తూ, పై కోర్టుల్లో అప్పీల్ చేసుకొనే అవకాశం రాజ్యాంగం పౌరులకు కల్పించిందని, అలాంటప్పుడు ఎస్పీ చెప్పిన దానిపై అభ్యంతరం తెలిపి, ఉన్నత స్థాయి విచారణ కోరే అవకాశం పౌరులకు లేదా.? అని వీరు ప్రశ్నించారు. న్యాయం కోరుతున్న బౌద్ధులపై ఇప్పటివరకు పదికి పైగా తప్పుడు కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోందని, ఇప్పుడు మరిన్ని కేసులు పెడతామని బహిరంగంగా ఎస్పీ చెబుతున్నారని, మీడియా సమావేశాలు కూడా పెట్టరాదని హుకుం జారీచేశారని, తొమ్మిదో తారీఖు "ధమ్మ ర్యాలీ"కి అనుమతి ఇచ్చేదిలేదని బహిరంగ ప్రకటనలు చేయడమే కాక, వి.కోటలో ఉండే వారికి కూడా నోటీసులు ఇచ్చారని, ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.? లేక రాచరిక వ్యవస్థలో ఉన్నామా.? అన్న అనుమానం కలుగుతోందని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వంగానీ, ప్రజా ప్రతినిధులుగానీ స్పందించక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు అన్నమయ్య జిల్లా ఎస్పీ నిరంకుశ వైఖరిపై స్పందించి, ఆయనపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి దొరస్వామి, బి ఎస్ పి పలమనేర్ ఇంచార్జ్ ఎన్ శ్రీనివాసులు, ఎన్వీవో సంస్థ శివరాం, బాస్ జిల్లా అధికార ప్రతినిధి సి వినోద్ కుమార్, రజక సంఘం మండల అధ్యక్షుడు మోహన్, మాల మహానాడు మండల కార్యదర్శి తంగరాజు, బాస్ మండల కార్యదర్శి సురేష్, రాజగోపాల్ , గోవిందరాజు బాస్ నాయకులు, వి సి కె పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 1996–2000 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు శనివారం వర్సిటీలో కలసుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు విద్యనభ్యసించి 25 ఏళ్లు కావడంతో రజతోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ఆ బ్యాచ్‌కు చెందిన కెమికల్, సివిల్, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ సహ వివిధ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన సుమారు 85 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళాశాలలో చదివిన మధురక్షణాలను జ్ఞాపకం చేసుకుంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. కార్యక్రమంలో అదేకళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు ప్రొఫెసర్ దివాకర్రెడ్డి, ప్రొఫెసర్ పి హేమ ఆర్గనైజింగ్ కమిటీకి నేతృత్వం వహించగా నీరజ, సుబ్బారెడ్డి, విభవర్దన్, విశ్వనాథ్, అమరేష్, నవీన్, మీనా, సతీష్ కుమార్, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్నదాత సుఖీభవ..పథకానికి శ్రీకారం



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు
మాటల ప్రభుత్వం కాదు.. ఇది చేతల ప్రభుత్వం..
సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపుతున్న వైనం
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.., అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవా పథకాన్ని అమలుపరచి అన్నదాతకు దన్నుగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఏ.పీ సర్కార్ కృషిని ఓ ప్రకటనలో కొనియాడారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవా -పీ.యం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం పై హర్ష వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా- పి.యం.కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టి, రైతన్నల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహారిస్తుందని నిరూపించారని తెలిపారు. ఇది మా ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా పెట్టుబడి నిధి కింద ఏటా మూడు విడతలుగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, రైతులను ఆదుకునే దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని సుమారు 46,86 లక్ష మంది అన్నదాతలకు 3,174,43 కోట్ల రూపాయలను జమ చేయడం హర్షనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల విషయంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు.., సత్ఫలితాలు ఇచ్చాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., రైతన్నల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఐక్యమత్యంగా ప్రజలకు చేరువ చేయాలని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైకాపాను బలోపేతం చేయడానికి గ్రామస్థాయి కమిటీలు



**చౌడపల్లి రూరల్ మేజర్ న్యూస్:** గ్రామస్థాయి నుంచి వైకాపాను మరింత బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలను నియమిస్తున్నట్లు వైకాపా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు ,చౌడేపల్లి మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్ద కొండమర్రి, వెంగళపల్లి, గడ్డం వారి పల్లి, పంచాయతీలయందు వైకాపా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నాగభూషణం రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలంలోని అన్ని పంచాయతీలలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అన్న నినాదంతో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలియపరుస్తున్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చకున్న కనీసం రైతులకు యూరియా దొరికే పరిస్థితి లేదు, గత ప్రభుత్వంలో మన ఇంట్లో ఉన్న మాదిరిగా రైతు భరోసా కేంద్రాల యందు యూరి యాని స్టాక్ ఉంచడం జరిగిందన్నారు. అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ ఎన్నికైన వారిని శాలువతో సన్మానించి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వైకాపా నాయకులు రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జెడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, వైస్ ఎంపీపీలు సుధాకర్ రెడ్డి , మాజీ జడ్పిటిసి రుక్మిణమ్మ ,మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి, సర్పంచులు జయసుధమ్మ , దొనపల్లి వెంకటరెడ్డి, జంగాలపల్లి రమణ, వెంగళపల్లి శేఖర, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి సహకారం

పిల్లారి ఫౌండేషన్ అధ్యక్షురాలు అమరావతి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి సహకారం అందిస్తామని పిల్లారి ఫౌండేషన్ అధ్యక్షురాలు అమరావతి అన్నారు. పిల్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎగువవీధి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి మాట్లాడుతూ తన తండ్రి పిల్లారి దుర్గాప్రసాద్ స్థాపించిన పిల్లారి ఫౌండేషన్ సేవలను నిరంతరాయంగా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పలకలు, తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రేఖ, సభ్యులు సుబ్రహ్మణ్యం, పిల్లారి ఫౌండేషన్ ప్రతినిధి హైమవతి, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అనురాధ, వర్మ, యశోద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని పిడి వికాస్ మరమ్మత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సోమవారం ఉదయం నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరం నందు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ వేదిక ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కారం మార్గం చూపనున్నామన్నారు. కావున నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పీడి దృష్టికి తీసుకెళ్లి, సమస్యలకు పరిష్కారం పొందవచ్చు అన్నారు.

## తిరుపతి పాత మెటర్నిటి హాస్పిటల్ నందు తల్లిపాల వారోత్సవాలు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి పాత మెటర్నిటి హాస్పిటల్ నందు తల్లిపాల వారోత్స వాలపై శనివారం గర్భిణిలు, బాలింతలకు అవగాహనా కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అదిథి గా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ప్రసంగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్ట్ 1 వ తేదీ నుండి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు జరుపు కుంటారన్నారు. అలాగే తల్లి పాలు అమృతం బిడ్డలకు మొదటి టీకా అని తెంపారు. తల్లి కి మొట్ట మొదట గా వచ్చే ముర్రుపాల లో అనేక పోషక పదార్థాలు వ్యాధి నిరోధక శక్తిని కల్గించే అంటి బాడీస్ విటమిన్లు ఇతర అంశాలు ఉంటా యని కనుక ముర్రుపాలు మరిచి పోకుండా తాగించాలని తెలిపారు. బిడ్డకు 6 మాసాల వరకు కేవలం తల్లి పాలే తాగించాలని ఆ తరువాత నే అనుబంధ ఆహారం ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం లేదని అన్నారు. తల్లి పాలు బిడ్డకు 2 సంల వరకు కొనసాగించవచ్చున్నారు. తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి అనుబంధం పెరుగుతుందన్నారు. తల్లి పాలు ఇవ్వడం పై ఎటువంటి అపోహలు వలదన్నారు. బాలింత కాలంలో తల్లి ఆకు కూరలు, పాలు, గుడ్లు వంటి మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ శాంతకుమారి, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని కబ్జా చేసిన పోలీసుపై చర్యలు తీసుకోండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిధిలోని రవీంద్ర నగర్ మొదటి క్రాస్‌లో సర్వే నంబర్ 173/1 లో పి రాధాకృష్ణరాజు పి వెంకటసుబ్బయ్యకు 2008లో ఒక ఎకరా 0.1 స్థలాన్ని రిజిస్టర్ జీపి రాయించి ఇచ్చినారు. అందులో మూడు సెంట్లు స్థలం వినాయక స్వామి గుడి నిర్మించేందుకు వెంకటసుబ్బయ్యకు కేటాయించారు. ఆ స్థలంలో రవీంద్ర నగర్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుగా ఉన్న తిరుపతి పడమర పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మల్లికార్జున్ అతనితోపాటు నాగేశ్వరరావు అసోసియేషన్ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ స్థలాన్ని వారు కబ్జా చేసి రాత్రికి రాత్రే రేకుల షెడ్డు నిర్మించి బెల్ట్ షాపుకు కేటాయించారని దీంతో రవీంద్ర నగర్ వాసులు ఈ కబ్జాపై అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఓ కార్పొరేటర్ ద్వారా బెదిరింపులు గురిచేసి వారిని అడ్డుకోనియకుండా చేసినట్లు రవీంద్ర నగర్ వాసులు ఆరోపించారు. ఈ విషయంపై తిరుపతి అర్బన్ తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని వీఆర్వో వచ్చి కబ్జా గురైన స్థలం వాస్తవమేనని చెప్పడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కమిషనర్ మౌర్య లు జోక్యం చేసుకొని హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జునపై చర్యలు తీసుకొవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, పిడుగు హరిప్రసాద్‌ను కలసిన ఉయ్యాల ప్రవీణ్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి, జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ ను శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ తన పై నమ్మకం ఉంచి నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా తనను నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదములు తెలియజేల్సిందిగా హరి ప్రసాద్ ను కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ పై హరి ప్రసాద్ సూచనలు చేశారని ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు.

## విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా పాఠశాలలలోకి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు తప్ప మిగతా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను బయటకు రాకుండా విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నమే అని పేర్కొన్నారు.



విద్యను వ్యాపారంగా మార్చుకొని కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలలో జరిగే అన్యాయాలు విద్యార్థి సంఘాల ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ఉత్తర్వుల ద్వారా ఇకనుండి కార్పొరేట్ ప్రైవేట్ వ్యాపారం అన్యాయాలను బయటికి తీసే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ప్రజాస్వామ్య హక్కులు ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విద్యార్థులపై ఇలాంటి అక్షర ఆంక్షలు తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి, పాఠశాల విద్యాశాఖ వెంటనే స్పందించి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## నిస్వార్థంగా పార్టీ కోసం పని చేసే నాయకులకు గౌరవం లేకపోవడం బాధాకరం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** 1997వ సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీ జెండాను మోస్తూ తెలుగుదేశం అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేస్తున్న నాయకులకు గౌరవం లేకపోవడం బాధాకరమని చిత్తూరు జిల్లా నగరికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామానుజం చలపతి, లతా ఉమాపతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చిత్తూరులో ఆయన



మీడియాతో మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో నగరి నియోజకవర్గ చివరి పొందడం పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ముసుగులో నగరిలో కొంతమంది అవినీతి అక్రమ వ్యాపారాలు చేసే వారికి పార్టీ ఫిరాయింపుదారులకు ప్రాముఖ్యత ఇవ్వడం అత్యంత బాధాకరమన్నారు. మాజీ కౌన్సిలర్ లత మాట్లాడుతూ నగరి మున్సిపాలిటీలో ఇంతవరకు కమిటీలు వేయకపోవడం కమిటీ సభ్యులు వివరాలు ప్రకటించకపోవడం దానిని రహస్యం ఏమిటో చెప్పాలన్నారు. బీసీ కులానికి చెందిన తెలుగు మహిళ అయిన తనపై కచ్చకట్టి పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టడం నగిరి ఎమ్మెల్యేకి తగదన్నారు. తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించే తమ వంటి వారికి జరుగుతున్న అన్యాయాలను నగిరి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ పరిశీలకులు ఊక విజయ్‌కుమార్, చెన్నూరుసుధాకర్ పరిశీలించాలని, జిల్లా అధ్యక్షులు సిఆర్.రాజన్ తగుచర్యలు తీసుకోవాలన్నారు.

## అట్టహాసంగా మేకల తిరుమలరెడ్డి జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు గ్రామంలో రామచంద్రపురం



మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. స్త్రీశక్తి పీఠంలో తిరుమల రెడ్డి పేరట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాణా సంచాలు పేలుస్తూ భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల సింగల్‌విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి, మధుసూదన్ రెడ్డి, చేకూరి వెంకటేశ్వర ప్రసాద్, ధనుంజయ రెడ్డి, బండి విజయ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, ధనంజయ, జగదీష్, ప్రభాకర్, బాబయ్య, రామమూర్తి, నరసింహారెడ్డి, రమణారెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పురోగతిపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సెక్టోరల్ ఆఫీసర్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు.



కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పి4 సర్వేలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు అందరూ బంగారు కుటుంబాలను స్వయంగా పరిశీలించి వారి స్థితి గతులను పక్కగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా సచివాలయ పరిధిలో కూడా సెక్రెటరీలు పూర్తి స్థాయిలో ఇన్వాల్వ్ అయ్యి పి4 సర్వే పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఏవైనా పొరపాట్లు జరిగితే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పల్లంపేట సెంటర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులు కోసం అన్నదాత సుఖీభవ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయకులు, రైతులు కలిసి నవ ధాన్యాలు వరి ధాన్యలు ఉద్దులు,పెసలు, మినుములు. రైతులు పండించే పంటలతో వారి చిత్రపటానికి పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా సూపర్ సిక్స్ పథకాలను హామీ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా రైతులకు ఈ రోజు వారి అకౌంట్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20000 రూపాయలు అందజేస్తామని మాటిచ్చి ఈరోజు మొదటి విడతగా 7వేల రూపాయలను వారి అకౌంట్లో జమ చేశారు. మినహాయించింది రెండు కంతుల్లో విడుదల చేస్తామని అదేవిధంగా 45 లక్షలు పైచిలుకు రైతులకు సుమారు 5000 కోట్ల రూపాయలను అందజేసిన ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్నారు. ఇదిరైతు ప్రభుత్వం అనేదానికి నిదర్శనం, ఇది చంద్రబాబు నాయుడు పాలన అన్నారు. అదేవిధంగా తల్లికి వందనం. పెన్షన్ల పెంపుదల. దీపం పథకం ద్వారా మహిళలు గ్యాస్ సిలిండర్ . ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు కావచ్చు అన్నిటిని అమలు చేస్తూ ముందుకు



పోయే ఏకైక సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాధ్యం అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి నవ రత్నాలు చెప్పి నువ్వు మోసాలకు పాల్పడడం మనం చూసామన్నారు మరి సూపర్ సిక్స్ పథకాలు గాల్లో కలిసిపోయాయి అన్నటువంటి జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిచి పైన కనపరిచిన పథకాలన్నీ కూడా వారు చూసి వారికి కనువిప్పు కలగాలని హితవ్ పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి.నాగరాజు నాయుడు, జిల్లా మాజీ రైతు ఉపాధ్యక్షులు డి.నాగేశ్వరరావు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ నాయుడు, పార్టీ నాయకులు రాఘవేంద్రరావు, కేశినేని సుబ్రహ్మణ్యం, మనోహర్ నాయుడు, కృష్ణ యాదవ్,జగదీష్ నాయుడు, వెంకయ్య, మునయ్య, హరిరెడ్డి, రామచంద్రయ్య. రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూపర్-6లో మరో పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు చేయూతనందించినట్లు టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి జిల్లాఅధ్యక్షుడు నరసింహ యాదవులు సంయుక్తంగా అన్నారు. శనివారం



సత్యవేడు బేరిశెట్టి కళ్యాణమండపంలో నియోజకవర్గంలోని 7మండలాలకు చెందిన 29653 మంది రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు కింద రూ.20.38 కోట్లుఅంజూరు అయింది తెలిపారు. ఈ మేరకు మండలాల వారీగా అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారులు సంఖ్య, వారి ఖాతాల్లో జమయ్యే మొత్తంను వివరించారు. ముఖ్యంగా ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పంటలకు ఎంతో ప్రాముఖ్యత అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రముఖ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మస్తాన్ యాదవ్, జెడ్పిటిసి విజయలక్ష్మి రెడ్డి, రామానుజులు నాయుడు, సతీష్‌నాయుడు, తిరుమలరెడ్డి, పద్మనాభ రాజు,వీకేఎన్ పరమశివం, గోపీనాథ్ రెడ్డి, సుధాకర్‌నాయుడు, లోకనాథ్ రెడ్డి, నరేంద్ర ముదిరాజ్, షణ్ముగం ముదిరాజ్, కోళ్ల చిన్నా ముదిరాజ్, ఈశ్వరయ్య ముదిరాజ్, సురేంద్ర రెడ్డి కోటిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,ప్రభుత్వ అగ్రికల్చర్ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం నిలిచేలా కృషి చేస్తాం

### జిల్లా నూతన ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి రఘుపతి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కళాశాలల్లో, అడ్మిషన్లు పెంచి, మెరుగైన ఫలితాలు సాధించి, జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేస్తామని చిత్తూరు జిల్లా నూతన ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి రఘుపతి తెలిపారు.చిత్తూరు జిల్లా డీఐఈఓగా రఘుపతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతనెల 31 వరకు అడ్మిషన్ల నమోదుకు అవకాశం ఇచ్చారని, ఈ నెల 11 వరకు మళ్ళీ మార్పు చేశారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను, ప్రభుత్వ కళాశాలలో చేరేలా క్రృషి చేస్తామని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, కార్యాలయ అధికారులు సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## అన్నదాత సుఖీభవ పంపిణీ

**సత్యవేడు మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని,అదే సమయంలో ఇక్కడ కొందరు చేస్తున్న బెదిరింపులకు బెదరడానికి ఇది వైసిపి కాదని టిడిపి పార్టీ అని తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ హెచ్చరించారు. శనివారం స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకానికి సంబంధించి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇటీవల నియోజకవర్గంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నరసింహ యాదవ్‌పై వ్యాఖ్యలు చేశారు.ఎవరైనా సరే పార్టీ హై కమాండ్ తీసుకుంటున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిందే అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి, టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీ మస్తాన్, పరమశివం,సతీష్‌నాయుడు, రామానుజన్ నాయుడు, యాచంద్ర నాయుడు, గోపీనాథ్ రెడ్డి, కన్నయ్య నాయుడు, మురళి(చికెన్‌చిన్న) షణ్ముగం, నారాయణవనం గిరిబాబు, శివకుమార్‌నాయుడు, శశి మోహన్ నాయుడు, నరేంద్ర, మాజీ సర్పంచ్ మోహన్, ప్రభాకర్ రెడ్డి,చిట్ రెడ్డి,కోటిరెడ్డి, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ, తహసిల్దార్ రాజశేఖర్,ఎంపీడీవో త్రివిక్రమరావు,బిఎన్ కండ్రిగ ఎంఆర్ఓ శ్రీదేవి,వివిధ వ్యవసాయ శాఖ అధికారులు మురళి, గౌరీ, సంజీవరెడ్డి, డివిజన్ ఎన్ఎఫ్ఏ నీలమ్మ, పకృతి మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్, వ్యవసాయ అసిస్టెంట్లు లోకనాథం,రుద్రయ్య,దుర్గ, హార్టికల్చర్ అధికారిని రాధారాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశం సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ముందుగా ఆలయం వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ ఈవో జె. శ్యామల రావు, జేఈవో వి. వీరబ్రహ్మం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్నాక ధ్వజస్తంభానికి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి వేద పండితులు వేద ఆశీర్వచనాలతో మంత్రి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో కేంద్ర మంత్రికి టిటిడి ఈఓ జె. శ్యామల రావు అమ్మవారి ప్రసాదాలు, వస్త్రాలను కేంద్ర మంత్రికి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్ర నాథ్, అర్చకులు బాబు స్వామి, ఏఈవో దేవరాజులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషియల్ మీడియా సహాయ కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి



**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా సహాయ కార్యదర్శిగా రొంపిచెర్ల మండలానికి చెందిన మేకల మధుసూదన్ రెడ్డి నియమిస్తూ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల చేశారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డి వైఎస్సార్సీపీ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. దీంతో మధుసూదన్ రెడ్డిని రాష్ట్ర సోషల్ మీడియాలో సహాయ కార్యదర్శిగా నియమించాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయనకు రాష్ట్రస్థాయి పదవి వరించింది. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపార. వైఎస్సార్సీపీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీ అధిష్టానం మేరకు పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి పని చేస్తానని అన్నారు.

## పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

**చిత్తూరు(ఆగస్టు 02),(అర్బన్):** భారత జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలను చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవన్ జ్యోతి అధ్యక్షత వహించి, పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు , జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవన్ జ్యోతి మాట్లాడుతూ...."పింగళి వెంకయ్య కేవలం జెండా రూపకర్త మాత్రమే కాదు, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. గొప్ప దేశభక్తుడు, భూగర్భ శాస్త్రవేత్త, మరియు బహుభాషా కోవిదుడు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన పాత్ర ఎనలేనిది. నేటి మన జాతీయ పతాకానికి తుదిరూపు ఇచ్చి, ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి జ్వాలను రగిలించిన మహనీయుడు ఆయన అన్నారు. ఆయన జీవితం నుండి విద్యార్థులు క్రమశిక్షణ, అలుపెరగని పట్టుదల, దేశభక్తి వంటి సుగుణాలను అలవర్చుకోవాలి. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని ఉద్బోధించారు. అనంతరం అధ్యాపకులు గోపీనాయక్, రెడ్డి బాషా, కోటేశ్వరరావు, రాజేష్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకంలోని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు వరుసగా త్యాగానికి, శాంతికి, పాడిపంటల కు సంకేతాలని, మధ్యలో గల అశోక చక్రం ధర్మానికి, ప్రగతికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. పింగళి వెంకయ్య వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని, యువతరం సామాజిక బాధ్యతతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. వారి ప్రసంగాలు విద్యార్థులలో కొత్త ఉత్తేజాన్ని, దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. ఈ వేడుకలలో కళాశా ల అధ్యాపకులు ఉమాదేవి, చంద్ర లతో పాటు ఇతర అధ్యాపక బృందం, సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమం జాతీయ భావాలను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడింది.




## అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి :కమిషనర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలో అనిధికారిక లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.134, ద్వారా అనధికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించి సవరణ ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో 30-06-2025 వరకు వేసిన అనధికార లే-అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము తో పాటు14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. లైసెన్సు సర్వేయర్, ఇంజనీర్లు, ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్ (నాన్-లే-అవుట్) లో ఉన్న మీ స్థలం యొక్క ప్లాన్లు తయారు చేయించుకోవాలని , అపరాధ రుసుములో 50% చెల్లించి, 26-07-2025 నుండి 90 రోజులు లోపు (24-10-2025లోపు) ఆన్‌లైన్‌లో (http://lrsdtcp.ap.gov.in) దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నగరపాలక సిబ్బంది తనిఖీ తర్వాత మిగిలిన రుసుములు,14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమ బద్ధీకరించుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు బాలన్స్ ఫీజులు, డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించు కోవాలని అన్నారు. క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు, ప్లాట్లపై చట్టం ప్రకారం జరిమానా విధించ బడుతుందన్నారు. అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ కాలువ సదుపాయాలు అనుమతించ బోమని అన్నారు. ఆమోదం లేని లేఅవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ యొక్క "నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్"లో నమోదు చేయబడతాయని, అటువంటి సైట్లలో ఏదైనా అమ్మకాలు అనుమతించ బడవన్నారు. అ ప్లాట్ల యజమానులకు 14% ఓపెన్ స్పేస్ చార్జిలలో 50% రాయితీ, 45 రోజులలోపు (10-09-2025 లోపు) పూర్తి రుసుము చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 10% రాయితీ, 45-90 రోజుల మధ్య (24-10-2025 లోపు) చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో5% రాయితీ, రైల్వే, రక్షణ శాఖల మార్గదర్శకాలలో ఉన్న షరతులను పాటిస్తామని తెలిపారు. అనధికార లే-అవుట్లు (నాన్-లే-అవుట్లు) లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు, లే-అవుట్లను వెంటనే తిరుపతి నగర పాలక సంస్థకు స్వయంగా, ప్రతినిధి ద్వారా సమర్పించాలని తెలిపారు. అనధికార లే-అవుట్లు, ప్లాట్ల యజమానులు, 90 రోజుల లో (24-10-2025 లోపు) ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరముల కొరకు "తిరుపతి నగర పాలక సంస్థ" కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను సంప్రదిం చాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



లాంటిదని ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని శనివారం నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కు వద్ద ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి మద్దాలి వెంకీ రెడ్డి చెందిన 30000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. . పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిది సీఎం సహాయనిధి అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పేదల కోసం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, గున్నం సేవా ట్రస్ట్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కురుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య, బట్ల కనుపూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి, గుర్రం కొండ మాజీ సర్పంచ్ ముప్పాళ్ళ పరంధామరాజు, పురుషోత్తం రాజు,అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చంద్రబాబు పరిపాలనలో స్వర్ణయుగం

### - తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ప్రకృతితో మమేకమై, పర్యావరణ సమతుల్యత పాటిస్తూ, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ తమ శక్తినంతా దారబోసి ఆహారాన్ని పండించి మనకు అందిస్తున్న రైతన్న శ్రేయస్సు కోరేవాడు మన చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000 లు ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం ప్రారంభం అవుతోందని, దానిలో భాగంగా 46,85,838 మంది రైతులు ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ కానున్నాయని తెలిపారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20000 ఆర్థిక భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు కేంద్రం సాయంతో అన్నదాత సుఖీభవ నిధులు ఒక్కో రైతుకు రూ.7000 తొలి విడతగా నేడు విడుదల చేయనుండటం రైతులకు భరోసా కలిగించే అంశమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆడ బిడ్డలకు శుభవార్త చెబుతూ మాటిచ్చిన విధంగా "స్త్రీ శక్తి" పేరుతో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఈ నెల 15 నుంచి అమలు చేయబోతున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి. దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, సయ్యద్ చాంద్ బాషా, సంజాకుల మురళీకృష్ణ, మురళీ నాయుడు, వెంకటేశ్వర్లు, సులేమాన్, అయ్యప్ప, చలపతి, కార్తీక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.